నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
శుక్రవారం | ఫిబ్రవరి 09, 2024 | www.navatelangana.com

వరంగల్ జట్టు ప్రథమ స్థానంలో నిలవాలి : జంగా



నవతెలంగాణ-గీసుగొండ

ఉమ్మడి వరంగల్ జిల్లా ఖోఖో బందం మున్ముందు జరిగే రాష్ట్ర స్థాయి,దేశ స్థాయి పోటీల్లో మొదటి స్థానంలో నిలవాలని ఉమ్మడి వరంగల్ జిల్లా ఖోఖో క్రీడా అధ్యక్షుడు జంగా రాఘవరెడ్డి క్రీడాకారులను ఉద్దేశించి అన్నారు. మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ హైస్కూల్‌లో ఖోఖో శిక్షణ శిబిరం ముగింపు లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఉమ్మడి వరంగల్ జిల్లా ఖోఖో అధ్యక్షుడు జంగా రాఘవరెడి మాట్లాడుతూ క్రీడాకారులు వారి క్రీడా నైపుణ్యంతో ఎన్నో ఘన విజయాలు సాధించి పుట్టిన ఊరుకు, కన్న తల్లితండ్రులకు మంచి పేరు తేవాలన్నారు. ఖోఖో శిక్షణ శిబిరానికి మౌలిక వసతులు, జెర్సీలకోసం ఆర్థిక సహాయం చేసిన అల్లం బాలకిషోర్ రెడ్డి,పెగల్లపాటి లక్ష్మీనారాయణను అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు మర్రెడ్డి, ప్రిన్సిపల్ పట్టాభి, దేహదారుఢ్య అధ్యాపకులు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఈవీఎంను క్షుణ్ణంగా పరిశీలించాలి

- వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



నవతెలంగాణ-కాశిబుగ్గ

ప్రతి ఈవీఎంను క్షుణ్ణంగా పరిశీలించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. గురువారం ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డులో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈసీఐఎల్ ఇంజనీర్లతో కొనసాగుతున్న ఈవీఎంల, ఎఫ్ఎల్‌సి ప్రక్రియను జిల్లా కలెక్టర్ ప్రావీణ్య పరిశీలించి సమర్థ నిర్వహణకు పలు సూచనలు చేశారు. కలెక్టర్ వెంట వరంగల్ ఆర్డీఓ వాసు చంద్ర, ఎన్నికల పర్యవేక్షకులు విశ్వనారా యణ, ఎమ్మార్వోలు, డిప్యూటీ ఎమ్మార్వోలు, ఎన్నికల సిబ్బంది తదితరులు ఉన్నారు.

ఓటరు తుది జాబితా విడుదల

నవతెలంగాణ-వరంగల్

కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు వరంగల్ జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఓటరు తుది జాబితా ప్రచురించినట్లు కలెక్టర్, జిల్లా ఎన్నికల పి.ప్రావీణ్య తెలిపారు. బుధవారం విడుదల చేసిన తుది ఓటరు జాబితా ప్రకారం రాజన్న వరంగల్ జిల్లాలో వరంగల్ ఈస్ట్, వర్ధన్నపేట, నర్సంపేట అసెంబ్లీ నియోజకవర్గాల్లో మొత్తం 7,63, 589మంది సాధారణ ఓటర్లుఉన్నారు. వరంగల్ ఈస్ట్ నియోజకవర్గంలో 2,56,507 మంది, వర్ధన్నపేట నియోజకవర్గంలో 2,72,078 మంది నర్సంపేట నియోజకవర్గంలో 2,35, 004 ఓటర్లు ఉన్నట్లు కలెక్టర్ వెల్లడించారు. సాధారణ ఓటర్లతోపాటు మూడు నియోజక వర్గాల్లో కలిపి మొత్తం 591మంది సర్వీస్ ఓటర్లు ఉన్నట్లు తెలిపారు.ఈ జాబితాను కలెక్టరేట్, రెవెన్యూ డివిజనల్ అధికారి, తహసీల్ కార్యా లయాలతో పాటు అన్నిపోలింగ్ కేంద్రాలలో ప్రజల పరిశీలనార్థం అందుబాటులో ఉంచుతున్నట్లు తెలిపారు. అలాగే అన్ని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలకు ఓటరు జాబితా కాపీని అందజేస్తామని చెప్పారు. జిల్లాలో ఇంకాఎవరైనా జనవరి 1 ,2024 నాటికి 18 సంవత్సరాలు నిండి ఓటరు జాబితాలో పేర్లు లేకుంటే వెంటనే ఓటరుగా నమోదు చేసుకోవాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి పీ.ప్రావీణ్య అన్నారు.

అభివృద్ధికి అందరు సహకరించాలి

నవతెలంగాణ-పర్వతగిరి



గ్రామాల అభివద్ధికి ప్రతీ ఒక్కరూ సహకరించాల ని ఇరిగేషన్ డిఈ,గోపనపల్లి ప్రత్యేక అధికారి ఆసర్ రాజు కోరారు. మండలంలోని గోపనపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం శానిటైజేషన్, పారిశుద్ధ్య కార్యక్రమాలను, అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చేసి అనంతరం పాఠశాలలో మధ్యాహ్న భోజనం వంట పనులను ఆయన పరిశీలించి నేరుగా విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయనను ఎంపీటీసి సూర రమేష్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ సెక్రటరీ కల్లెపుసదానందం, హెచ్ఎంలు లింగమూర్తి, పూర్ణచందర్, ఉపాధ్యాయులు శ్రీనివాస్, గఫార్, సదానందం, దామోదర్, కరుణాకర్, ప్రణయ్, ఫరీద్, శ్రీధర్‌కుమార్ అంగన్వాడీ టీచర్స్ ఉపేంద్ర, సరిత, ఆశా వర్కర్లు మంజుల, నవ్య, కరోబార్ రాజు పాల్గొన్నారు.

ప్రత్యేక అధికారికి సన్మానం

మండలంలోని అనంతారం గ్రామపంచాయతీ కి స్పెషల్ ఆఫీసర్ వచ్చిన ఇరిగేషన్ డిఈ రాజు గ్రామపంచాయతీ కార్యాలయం లో ను గురువారం ఎంపిటిసి సూర రమేష్, మాజీ సర్పంచ్ తౌటి దేవేందర్ లు శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ దివ్య, రతన్, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆశా వర్కర్లపై ఏఎన్‌సి టార్గెట్ల వేధింపులు ఆపాలి

- పెండింగ్ పారితోషికాలు వెంటనే చెల్లించాలి
- సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యురాలు మాధవి

నవతెలంగాణ-కాశిబుగ్గ



ఆశ వర్కర్లపై ఏఎన్‌సి టార్గెట్ల వేధింపులు వెంటనే ఆపాలని సీఐటీయూ రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యురాలు కాసు మాధవి అన్నారు. ఆశా వర్కర్లపై ప్రభుత్వం అవలంభిస్తున్న విధానాలను నిరసిస్తూ గురువారం వరంగల్ వైద్యఆరోగ్య శాఖ కార్యాలయం ముందు సీఐటీయూ ఆధ్వర్యంలో ఆశావర్కర్లు ధర్నా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సీఐటీయూ రాష్ట్రవర్కింగ్ కమిటీ సభ్యురాలు కాసు మాధవి మాట్లాడుతూ ఆశా కార్యకర్తలకు గత రెండు నెలల పెండింగ్ పారితోషకాలను వెంటనే విడుదల చేయాలని, కనీస వేతనంగా రూ.26వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఏఎన్సి టార్గెట్ పేరుతో ఆశలపై వేధింపులు అరికట్టి, ఫిక్స్ పారితోషికాలు పెంచాలని ప్రమాద బీమా ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలన్నారు. పదవి విరమణ చేసిన ఆశలకు రూ.10వేల పెన్షన్ ఇవ్వాలని, 45వ ఐఎల్సి సిఫారసుల ప్రకారం ఆశలను కార్మికులుగా గుర్తించి కనీస వేతనం, మౌలిక సదుపాయాలు కల్పించాలని పిహెచ్సిలో మంచినీటి సౌకర్యం, మూత్రశాల సౌకర్యం కల్పించాలని, ఎన్‌హెచ్ఎంకు నిధులు పెంచి బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం ఆశా వర్కర్లు ఎదుర్కొంటున్న సమస్యలపై వరంగల్ డిఎంహెచ్ఓకు వినతి పత్రం సమర్పించగా తమ పరిధిలోని సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. ధర్నా కార్యక్రమంలో పద్మ, రజిని, నిర్మల, రేణుక, మాధవి, రజియా, వనమాల, స్రవంతి, రాధిక, స్వప్న, సుజాత, సునిత పాల్గొన్నారు.


ఆశా వర్కర్స్ యూనియన్ నూతన కమిటీ ...

సిఐటియు రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యురాలు కాసు మాధవి ఆధ్వర్యంలో ఆశ వర్కర్స్ యూనియన్ నూతన జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. నూతన కమిటీ జిల్లా అధ్యక్షురాలిగా చిన్నగాని రాణి, కార్యదర్శిగా సినపెల్లి చైతన్య లను ఎన్నుకున్నారు.

మహిళల్లో సామాజిక చైతన్యం పెంపొందించాలి

- డీఆర్‌డీఏ సెర్ప్ సీసీ గోలి కొమరయ్య

నవతెలంగాణ-వర్ధన్నపేట



వివోఏ లందరూ బాధ్య తాయుతంగా విధులను నిర్వ ర్తిస్తూ వివో ప్రతినిధుల సమ న్వయ సహకారంతో మహిళలు సామాజిక చైతన్యాన్ని పెంపొందించుటకు కృషి చేయాలని డిఆర్డిఎ సెర్ప్ సిసి గోలి కొమరయ్య సూచించారు. గురువారం మండలంలోని ఇల్లందలో వివో ప్రతినిధులకు వివోఏ లకు క్లస్టర్ లెవెల్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కొ మురయ్య మాట్లాడుతూ పేద మహిళ ఆర్థిక సామాజిక అభివద్ధి కోసం ప్రతి ఒక్కరూ అంకిత భావంతో పనిచేయాలని కోరారు. లోకోస్ యాప్ లో ప్రొఫైల్ డాటాను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు . ఫుడ్ ప్రాసెసింగ్, న్యూ ఎంటర్ప్రైజెస్, ఎస్విఈపిరుణాల ద్వారా ఆదాయ అభివృద్ధి పెంపొందించుకోవాలని సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో ఐబి ఏపీఎం ఎర్రబెల్లి వేణుగోపాల్, వివో ప్రతినిధులు పద్మ, భాను, అనిత, నజీమా, సుమలత, లక్ష్మి వివో ఏలు ఆకుల స్రవంతి, రమ్య, రమా, కత్తి స్రవంతి, శోభా, రోజా, మమత, పద్మవతి, తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా..! నా యొక్క క్లయింటు శ్రీమతి రహమత్ ఉన్నిసా, W/o. ముఖ్తర్ హుస్సేన్, R/o.(Present) H.No.11-23-5/A, LB Nagar, Warangal వరంగల్ గార్లకు ఏనుమాముల గ్రామంలోని సర్వే నెంబర్ 250/Aలో 500 గజముల భూమికి సంబంధించిన 2629/2008 రిజిస్ట్రేషన్ పత్రాలు ఏనుమాముల మార్కెట్ రోడ్‌లో 04/02/2024 ఆదివారము రోజున ఆటోలో వెళ్తుండగా ఎక్కడో పడిపోయినవి అని తెలియచేస్తున్నాము. దొరికినవారు Cell: 8374974871 నెంబర్‌కి తెలియపరచగలరు. దొరికిన వారికి తగిన పారితోషికం ఇవ్వబడును.

PENDYALA ANIL KUMAR
MBA.,LL.B
R/o. # 11-22-264, Opp.Indiramma Statue, Kashibugga, Warangal
Cell : 7036553922

చికిత్స కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి : కలెక్టర్



నవతెలంగాణ-వరంగల్

మద్యం, మాదక ద్రవ్యాల బాధితుల చికిత్స కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లాకలెక్టర్ పి.ప్రావీణ్య పేర్కొన్నారు. గురువారం దేశవ్యాప్తంగా 41 మద్యం, మాదక ద్రవ్యాల బాధితుల చికిత్స కేంద్రాలను కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వశాఖ మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో మంత్రి డాక్టర్ వీరేంద్రకుమార్ వర్చువల్గా ప్రారం భించగా ఎంజీఎంలోని కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య, పోలీస్ కమిషనర్ అంబరీష్ కిశోర్‌ఝా, ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా మంత్రి, రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ పంపిన సందేశాన్ని ఆసుపత్రి పర్యవేక్షకులు చంద్రశేఖర్ చదివి వినిపించారు.ఈ సందర్భంగా మహిళ, పురుషులకు వేర్వేరుగా చికిత్స అందించడానికి పదిపడకల చొప్పున వార్డు ఏర్పాటు చేసిన వార్డులను కలెక్టర్, సీపీలు ప్రారంభించి చికిత్స పొందుతున్న పేషెంట్స్‌తో వైద్య సేవల గురించి తెలుసుకున్నారు.జిల్లా కలె క్టర్ పి. ప్రావీణ్య మాట్లాడుతూ వరంగల్ జిల్లా లో ఎంజీఎం ఆసుపత్రిలో 50 బెడ్స్‌తో మానసిక వైద్యశాల వార్డుతోపాటు మత్తు పదార్థాలకు బానిసలకు చికిత్సలు అందించడం జరు గుతున్నదని, డ్రగ్స్‌ఆల్కహాల్, టొబాకో బానిసలు సేవలు సద్వినియోగం చేసుకునేలా వివిధ ప్రచార మాధ్యమాల ద్వారా ప్రచారం కల్పించాలన్నారు.

ఈ కేంద్రంలో మద్యానికి, మాదక ద్రవ్యాలు (గంజాయి, డ్రగ్స్ నల్లమందు)లకు అలవాటుపడి బానిసలైన వారికి కౌన్సెలింగ్, చికిత్సఅందిస్తామన్నారు. అవసరమైన వారిని ఆసుపత్రిలో చేర్చుకొని చికిత్స మందులు అందజేస్తామని పేర్కొన్నారు. ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు.గత సంవత్సరం 210మందికి ఈ వార్డులో చికిత్స అందించ డం జరిగిందని, మత్తు పదార్థాలకు బానిసలైన చాలా కుటుంబాలు చికిత్సలు తీసుకోవడానికి ముందుకు రావడానికి సంకోచిస్తున్నారని దీనికి ప్రత్యామ్నాయంగా జిల్లా సంక్షేమ శాఖ మెప్మా సమన్వయంతో స్వయం సహాయక సంఘాల గ్రూపుల సహకారంతో వారిలో అవగాహన కల్పించాలన్నారు.పోలీస్ సహకారంతో మెడికల్ ,ఫారెస్ట్ ,పోలీస్ సమ న్వయంతో అవగాహన కల్పించి వారికి చికిత్సలు అందించడంతో పాటు మత్తు పదార్థాలు సరఫరా కాకుండా చర్యలు తీసుకొంటున్నట్లు తెలిపారు. మత్తుపదార్థాలు బానిసలైన వారు ముందుకు వచ్చి చికిత్స తీసుకొని ఉత్తమపౌరులుగా బయటకు బయటకు వచ్చి సమాజంలో ఒక వ్యక్తిగా గుర్తింపు పొందా లని ఆకాంక్షించారు.

అనంతరం వరంగల్ సీపీ అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ గతంలో తాను ఎస్పీగా పని చేసినప్పుడు ఇక్కడ గుడుంబా సమస్య ఉండేదని, ఇప్పుడు యువత గంజా యికు బానిసలుగా మారుతున్నారన్నారు. మెడికల్, పోలీస్ శాఖలు సమన్వయంతో పనిచేసి మత్తు పదార్థాలకు బానిసైన వ్యక్తులు బాధితులకు వైద్యసేవలందేలా చర్యలు తీసుకొంటామన్నారు. 90శాతం రోగాలు పొగాకు ఉత్పత్తులు వాడటం వల్ల వస్తున్నాయని హార్ట్ ఎటాక్, లివర్ డ్యామేజ్, నరాలు సంబంధించిన వ్యాధులున్నాయని,రైతులు గమనించి పండించొద్దని కోరారు.

అంతకు ముందు రాష్ట్ర అటవీ దేవాదాయ పర్యా వరణ శాఖ మంత్రి కొండా సురేఖ పంపిన సందేశాన్ని ఎంజీఎం సూపరిండెంట్ ఎంజీఎం అభివృద్ధిని ముఖ్యంగా ఒక వరంగల్ బిడ్డగా నేనెప్పుడూ కోరుకుంటానని, ఎంజీఎం నాకెప్పుడూ ప్రత్యేకం. యువత ఎందరో నేడు ఈ వ్యసనాలకు బానిసకావడం వలన వారి కుటుంబాలు ఛిన్నాభిన్నమవుతు న్నాయని ఈ సమస్యలపై సరైన శిక్ష లభించడం ఎంతో అవసరం నా సొంత నిధుల నుండి కూడా నేను ఈ సౌకర్యానికి మరింత ఆర్థికసహాయం అందిస్తాను. ప్రజలందరూ ఈ సౌకర్యాన్ని వినియోగించుకోండి. ప్రజా ఆరోగ్యానికి ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యం ఇస్తుందని,గత ప్రభుత్వం కెఎంసి మానసిక ఆరోగ్య విభాగానికి కేంద్రం అందించిన రూ.12 కోట్ల నిధులను 2018 నుంచి విడుదల కాకుండా జాప్యం చేసి అభివృద్ధిని అడ్డుకుందని ఈ నిధులను విడుదల చేయడానికి ప్రయత్నం చేసి మానసిక ఆరోగ్య చికిత్స అభివద్ధికి తోడ్పాటున అందిస్తామని మానసిక ఆరోగ్య విభాగాన్ని సందర్శిస్తానని మంత్రి అన్నారు.

అనంతరం గంజాయి రహిత జిల్లాగా చేయుటకు తమ వంతు సహ కరిస్తామని ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో ఎంజీ ఎం సూపరిండెంట్ చంద్రశేఖర్, జిల్లా సంక్షేమ అధికారి శారద, మానసిక వైద్య నిపుణులు డాక్టర్ శ్రీనివాస్, కేఎంసీ ప్రిన్సిపల్ డాక్టర్ మోహన్‌దాస్‌లు పాల్గొన్నారు

బీజేపీ మతతత్వ,కార్పొరేట్ విధానాలను వ్యతిరేకిద్దాం



నవతెలంగాణ-కాశిబుగ్గ

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అవలంభిస్తున్న మతతత్వ, కార్పోరేట్ విధానాలను కలిసికట్టుగా వ్యతిరేకించాలని వరంగల్ జిల్లా ఆల్ ట్రేడ్‌యూనియన్ నాయకులు పిలుపునిచ్చారు. గురువారం వరంగల్ జిల్లా ఆల్ ట్రేడ్‌యూనియన్ జాయింట్ ప్లాట్‌ఫామ్ ఆధ్వర్యంలో కాశీబుగ్గలోని డీసెంట్ ఫంక్షన్ హాల్‌లో సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి గన్నారపు రమేష్, షేక్ బాష్మియా, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకుడు సిహెచ్ రంగయ్య, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షుడు పుల్ల రమేష్, ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షుడు గంగుల దయాకర్ ఏఐసిటియు జిల్లా కార్యదర్శి నర్ర ప్రతాప్, ఎండి కాసిం లు మాట్లాడుతూ ఈనెల 16న జరుగుతున్న దేశవ్యాప్త కార్మిక గ్రామీణబంద్‌ను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్పొరేట్‌సంస్థలకు అనుకూలంగా ఉంటూ ప్రజా, కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలతో పరిపాలన సాగిస్తుందన్నారు. భారతదేశంలోని సహజ వనరులను ప్రభుత్వరంగ సంస్థలను కారుచౌకగా స్వదేశీ విదేశీ కార్పోరేట్ శక్తులకు అమ్మేస్తున్న పరిస్థితి ఉందన్నారు. ఒక పక్క నిత్యావసరవస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతుండగా ప్రధాని మోడీ ఏమాత్రం పట్టించుకోవడం లేదన్నారు. 3 రైతాంగ వ్యతిరేక చట్టాలను నిరంకుశంగా ఆమోదించి కార్మిక కర్షక ఉద్యమంతో ఆ చట్టాలను ఉపసంహరించుకున్నారని గుర్తు చేశారు. రైతుపండించిన పంటకు కనీస మద్దతు ధర అందడం లేదని ఆవేదనవ్యక్తం చేశారు. కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను కాలరాస్తున్న కేంద్రంలోని బిజెపి ప్రభుత్వాన్ని వచ్చే ఎన్నికలలో గద్దె దింపాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు మాలోతు సాగర్, వివిధ సంఘాల నాయకులు చెన్నకేశవులు, పాశంరవి, గజ్జల లింగమూర్తి,, బడుగుల రాములు, రవి, మహబూబ్ పాషా, జన్ను ప్రకాష్, యాకూబ్, తదితరులు పాల్గొన్నారు.

తమ్మినేనికి సీపీఎం నాయకుల పరామర్శ



నవతెలంగాణ-హనుమకొండ

ఇటీవల అనారోగ్యానికి గురైన సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రంను బుధవారం సీపీఎం నాయకులు ఖమ్మం పార్టీ ఆఫీసులో పరామర్శించారు. పరామర్శించిన వారిలో సీపీఎం హనుమకొండ జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి, జిల్లా నాయకులు గొడుగు వెంకట్, మంద సంపత్, కాడబోయిన లింగయ్య, కంచర్ల కుమార్ స్వామి తదితరులు ఉన్నారు.

విద్యార్థుల ఆత్మహత్యలపై విచారణ జరపాలి

నవతెలంగాణ-గీసుగొండ

భువనగిరి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థినీలవి ఆత్మహత్యలు కావని ముమ్మాటికీ హత్యలేనని వాటిపై విచారణ జరిపి బాధ్యులపై చట్ట ప్రకారం శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలని మాల పోరాట రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు తుప్పరి రంజిత్ కుమార్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భువనగిరిలోని సాంఘిక సంక్షేమ ఎస్సి హాస్టల్ లో ఇద్దరు విద్యార్థి నుల ఆత్మహత్య ఘటనజరిగి వారంరోజులు కావస్తున్నా ఎలాంటి విచారణ చేపట్టకపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తంచేశారు. పిల్లల భవిష్యత్తు బాగుండాలని ఎంతో ఆశతో ఉన్నత చదువులు చదివించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆశపడ్డ తల్లిదండ్రుల కళ్ళలో కన్నీరు చూస్తుంటే చాలా బాధగా ఉందన్నారు. సాంఘిక సంక్షేమ పాఠశాల హాస్టల్లోకి అపరిచితులు వస్తుంటే హాస్టల్ యజమాన్యం ఏం చేస్తుందో అర్థం కావటం లేదని అన్నారు.ఏది ఏమైనా చివరికి ఈ ఆత్మహత్యలకు కారణం ప్రిన్సిపాల్, హాస్టల్ వార్డెన్లే కీలక కారకులని వారిపై మండిపడ్డారు.

హెచ్ఐవీ ఎయిడ్స్‌పై కళాజాత ప్రదర్శన

నవతెలంగాణ-నల్లబెల్లి



తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు వరంగల్ జిల్లాకలెక్టర్, డీఎం అండ్ హెచ్ఓ, డ్యాప్కో, వరంగల్ డిపిఎం స్వప్న మాధురి సహకారంతో మండలంలోని రుద్రగూడెంలో వైఆర్‌జి కేర్‌లింక్ వర్కర్ స్కీం డిఆర్‌పి జ్యోతి, లింక్‌వర్కర్ వీరన్న ఆధ్వర్యంలో కళారంజని సందీప్ కళాబృందం ద్వారా గురువారం బస్టాండ్ ఆవరణంలో హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధిపై కళాకారులు పులిపాక సందీప్, సురేష్, సమ్మయ్య, రజని, వెన్నెల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గందే శ్రీలత శ్రీనివాస్ గుప్తా, పంచాయతీ కార్యదర్శి పద్మనాభస్వామి, ఏఎన్ఎం అనిత, కస్తూరి, ప్రేమలత, ప్రజలు పాల్గొన్నారు.

సీఐటీఐఐఎస్-2.0 ఛాలెంజ్‌లో జీడబ్ల్యుఎంసీ కమీషనర్



నవతెలంగాణ-వరంగల్

న్యూ ఢిల్లీలో జరిగిన స్మార్ట్ సిటీ 2.0 ఛాలెంజ్‌లో బల్దియా కమీషనర్ షేక్ రిజ్వాన్‌బాషా పాల్గొన్నారు. స్మార్ట్‌సిటీ మిషన్‌లో భాగంగా కేంద్రమినిస్ట్రీ ఆఫ్ హౌసింగ్‌అండ్‌అర్బన్ ఎఫైర్స్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యం లో నిర్వహి స్తున్న సిటీ ఇన్వెస్ట్‌మెంట్ టు ఇన్నోవేటివ్ అండ్ సస్టైన్ ఢిల్లీలోని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ అర్బన్ ఎఫైర్స్‌లో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో దేశ వ్యాప్తంగా 84 నగరాలు ఎంపిక కాగా తొలిరౌండ్‌లో భాగంగా ఆయా నగరాలు స్మార్ట్ సిటీ ప్రాజెక్ట్‌లో భాగంగా చేపట్టిన వివిధ అభివృద్ధి పనులపై ప్రెజెంటేషన్, ప్రదర్శన ఆధారంగా ఎంపిక చేసిన కొన్ని నగరాల్లో నేడు నిర్వహించిన జ్యూరీ ఇంటర్వ్యూలో 18నగరాలను ఎంపిక చేసి ఎంపికైన నగరాలకు వివిధ అభివద్ధి పనుల కోసం రూ.135 కోట్లు అందజేస్తారు. ఈ సందర్భంగా కమీషనర్ స్మార్ట్ సిటీ సిఐటిఐఐ ఎస్-2.0 ఛాలెంజ్ లో జ్యూరీ ముందు ప్రజంటేషన్ ఇస్తూ తెలంగాణ రాష్ట్రంలో రెండవ అతిపెద్ద, చారిత్రక నగరంగా గుర్తింపు పొందిన వరంగల్ నగరం రాష్ట్రం నుండి ఈ ఛాలెంజ్‌కు ఎంపికైన ఏకైక నగరమని, హైదరాబాద్ తర్వాత అభివృద్ధి పథంలో దూసుకెళ్తున్న వరంగల్ నగరానికి ఈ ప్రాజెక్ట్‌లో ఎంపిక కావడం అతిముఖ్యం అని, నగరంలో చేపట్టిన సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్, పారిశుధ్య నిర్వహణ, బయోమైనింగ్ విజయవంతంగా అమలు చేస్తున్నామన్నారు. ఈ ఛాలెంజ్‌లో సత్తాచాటి ఎంపికవ్వడం అత్యంత ప్రధానం అని పేర్కొన్నారు.

కార్యక్రమంలో వరంగల్ జిల్లా అదనపు కలెక్టర్ అశ్వినితానాజీ వాకడే, బల్దియా ముఖ్య ఆరోగ్యాధికారి డాక్టర్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

గ్యాస్ సిలెండర్ సంబంధిత సమాచారం నమోదు చేయండి

ఖచ్చితత్వంతో కూడిన గ్యాస్ సిలిండర్ సంబం ధిత సమాచారం నమోదు చేయాలని రిసోర్స్ పర్సన్లు లను బల్దియా కమిషనర్ షేక్ రిజవాన్ బాషా నేడోక ప్రకటనలో ఆదేశించారు. బల్దియా పరిధిలోని హనుమకొండ జిల్లాకు సంబంధించి 27 వేలు, వరంగల్ జిల్లా కు సంబం దించి 28 వేల అభయహస్తం దరఖాస్తుల్లో గ్యాస్ సిలెండర్ సంబంధిత సమాచార నమోదు అస్పష్టం గా నమోదు అయినట్లు గుర్తించడం జరిగిందని, ఆ సమాచారాన్ని సరి చేయడానికి బల్దియా వ్యాప్తంగా ఉన్న 66 డివిజన్ లలో రిసోర్స్ పర్సన్లు నేటి నుండి క్షేత్రస్థాయిలో పర్యటించి లేదా ఫోన్ ద్వారా దాని సమాచారాన్ని సేకరించి ప్రత్యేకంగా ప్రభు త్వం సూచించిన ఆప్‌లో నమోదు చేస్తారని కావున ప్రజలందరూ ఆర్‌పిలకు సహకరించా లని, ఒక రేషన్ కార్డుకు సంబంధించి ఒక సిలిం డర్ నమోదు మాత్రమే జరుగుతుందని, ఇట్టి విషయాన్ని ప్రజలు గమనించాలని అన్నారు.

మెప్మా సిబ్బంది, కమ్యూనిటీ ఆర్గనైజర్లు నేటి నుండి క్షేత్ర స్థాయిలో సర్వే చేసి నమోదు జరిగేలా అనునిత్యం పర్యవేక్షించాలని మెప్మా అధికారు లను కమిషనర్ ఆదేశించారు.

కాకులేనెలో 'కాసుల పంట'

- అనుమతికి మించి తవ్వకాలు..
- నిబంధనలు అతిక్రమించి అమ్మకాలు..
- ఓ 'రియల్' వ్యాపారి అక్రమ దందా..!



నవతెలంగాణ-నర్సంపేట/ నల్లబెల్లి

ఒకనాడు కాకులు దూరని అటవీని తలపించిన 'కాకులేనె' నేడు రియల్ ఎస్టేట్ వ్యాపారులకు కాసులు కురిపిస్తుంది.. అనుమతికి మించి మొరం తవ్వకాలు చేసి అక్రమంగా అమ్మకాలు చేసి ప్రభుత్వయేతర అవసరాలకు ఉపయోగిస్తున్నారు. ఇంజనీరింగ్ అధికారులు ఇచ్చిన వర్క్‌ఆర్డర్‌కు భిన్నంగా మొరంను వెంచర్‌లకు, ఇతరులకు విక్రయించి సొమ్ము చేసుకొంటున్నారు. లక్షలాదిగా రాయల్టీని ఎగనామం కొట్టి ప్రభుత్వ ఖజానాకు గండికొడుతున్నారనే ఆరోపణలు వెలువడుతున్నాయి.. అక్రమ మట్టి తవ్వకాలను అరికట్టాల్సిన మైనింగ్, రెవెన్యూ అధికారులు ప్రేక్షకపాత్ర పోషించడం వల్లనే ఈ మట్టిదందా మూడు పువ్వులు ఆరుకాయల్లా వర్ధిల్లుతుందనేది స్పష్టమౌతుంది. ఇందుకు సాక్షిగా నల్లబెల్లి మండలంలో మొరం దందా నిత్యకృత్యంగా సాగడమే నిదర్శనం. నల్లబెల్లి రెవెన్యూ శివారులోని 'కాకులేనే' ప్రాంతాన్ని కొనుగోలు చేసి ఓ కన్స్ట్రక్షన్ కంపెనీ రోడ్డు నిర్మాణ పనులకు మట్టి ఉపయోగించడానికి తాత్కాళిక అనుమతి తీసుకొంది. మూడు నెలల క్రితం ఆర్‌అండ్‌బీ ఇంజనీరు అధికారి వర్క్ ఆర్డర్ ద్వారా కాకులేనే ప్రాంతంలో మట్టితవ్వకాలు చేపడుతున్నారు. ఈనెల 4వరకు 1,000 మెట్రిక్ టన్నులు తవ్వకానికి అనుమతి తీసుకొన్నారు. ఆ తర్వాత తిరిగి ఈ నెల 14 వరకు మరో వెయ్యి మెట్రిక్ టన్నుల మొరం తవ్వకొనడానికి మైనింగ్‌శాఖ నుంచి అనుమతి పొందారు. 2 వేల మెట్రిక్ టన్నుల మట్టిని ఆర్‌అండ్‌బీ ఇచ్చిన వర్క్‌ఆర్డర్‌తో రోడ్డుకు మాత్రమే ఉపయోగించాల్సి ఉంది. ఈ రోడ్డు పనులకు ఉపయోగించే మొరంపై రాయల్టీ, సీనరేజ్ చార్జీలు ఇతర టాక్స్‌ల పేరిట టన్నుకు రూ.45చొప్పున మైనింగ్ శాఖకు చెల్లించారు. అనుమతి తీసుకున్న కంపెనీ ఒకటైతే ఇక్కడ తవ్వకాలు మరొకరు చేస్తున్నట్లు అక్కడి సిబ్బంది ద్వారా తెల్సింది. ఇందుకు భిన్నంగా అధికంగా మట్టిని తవ్వకాలు చేసి బహిరంగంగా అమ్మకాలు చేస్తూ రాయల్టీని ఎగనాం కొడుతున్నట్లు తెల్సుతుంది.

నెల రోజులుగా నర్సంపేటలోని ఓ వెంచర్ పనులకు మొరం తరలించారు. అదే కాకుండా ఇతర నిర్మాణాలకు టిప్పర్ లోడ్ కు రూ.10 వేల చొప్పున అమ్మకం చేసి సొమ్ము చేసుకుంటున్నారని సమాచారం. నిబంధనల ప్రకారం మైనింగ్ శాఖ నుంచి పూర్తిస్థాయి అనుమతి తీసుకొని రాయాల్టీని చెల్లించాలి. అందుకు విరుద్ధంగా రోడ్ల పేరిట అనుమతి తీసుకొని దొడ్డిదారిన మట్టి అమ్మకాలు చేయడం వల్ల ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి పడుతుందనే చెప్పాలి. అనుమతి తీసుకున్న రెండువేల మెట్రిక్ టన్నుల మట్టిపై రూ.90 వేలు రాయాల్టీ చెల్లించారు. ఈ అనుమతిపై దాదాపు ఒక్కో ట్రాక్టర్‌లో నాలుగు టన్నులు, టిప్పర్ లో 15 టన్నుల మట్టిలోడ్ అవుతుంది. ఒక్కో ట్రాక్టర్‌కు రూ.188, టిప్పర్‌కు సుమారు రూ.675 రాయాల్టీ చెల్లించాల్సి ఉంది. మైనింగ్ అధికారుల నుంచి ప్రభుత్వేతర అవసరాలకు అనుమతి తీసుకున్నట్లయితే ఇంతకు మించి రాయల్టీని విధించే అవకాశం ఉంది. నిబంధనలను అతిక్రమించి ఈ మొత్తాన్ని తవ్వకాలు చేస్తున్న కాంట్రాక్టర్‌లు ఎగ్గొడుతున్నట్లే చెప్పాలి. మైనింగ్‌అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీలు చేసినట్లయితే అక్రమ మట్టి తరలింపును నియంత్రించే అవకాశం ఉందనే అభిప్రాయం వ్యక్తమౌతుంది.

ఇప్పటికైనా మైనింగ్, రెవిన్యూ శాఖ అధికారులు స్పందించి అక్రమ మట్టి దందాను అరికట్టాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

అనుమతికి మించి తవ్వకాలు చేస్తే షోకాజ్ నోటీసులు :

మధు, ఆర్ఐ, మైనింగ్ శాఖ వరంగల్

నల్లబెల్లి రెవిన్యూ శివారులో ఆర్ఆర్ఆర్ కంపెనీ తాత్కాలిక అనుమతి తీసుకొంది. ఆర్‌అండ్‌బీ ఈఈ వర్క్ ఆర్డర్ ప్రకారం 2వేల మెట్రిక్ టన్నుల మట్టిని రోడ్డు పనులకు తరలించేందుకు అనుమతి ఇచ్చాం. ఈ తవ్వకాలకు ఈనెల 14 వరకే అనుమతి ఉంది. తనిఖీలు చేసి ఇందుకు విరుద్ధంగా అధిక మట్టిని తవ్వి ఇతర అవసరాలకు అమ్మకాలు చేస్తే కంపెనీకి షోకాజ్ నోటీసులు జారీ చేస్తాం. ఆ తదుపరి నిబంధనల ప్రకారం చర్యలు చేపడుతాం.

మొక్కలతోనే కాలుష్య నియంత్రణ



నవతెలంగాణ-శాయంపేట

మొక్కల పెంపకంతో వాతావరణంలోని కాలుష్య నియంత్రణ జరుగుతుందని గ్రామ స్పెషల్ ఆఫీసర్, ఏవో గంగా జమున అన్నారు. మండలంలోని కొత్తగట్టుసింగారం, సూరంపేట, తాహారాపూర్ గ్రామాలలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలలో భాగంగా గురువారం ఏఓ గంగాజమున గ్రామ నర్సరీలను సందర్శించి పరిశీలించారు. నర్సరీలలో పెరిగిన కలుపు మొక్కలను తొలగించాలని, మొక్కలను సంరక్షించాలని అన్నారు. పల్లె ప్రకృతి వనం, బహత్ పల్లె, రెవెన్యూ ప్లాంటేషన్ మొక్కలకు పెన్సింగ్, పొదలను సరి చేయాలన్నారు. తెలంగాణ క్రీడా ప్రాంగణంలో, స్మశాన వాటికలలో పెరిగిన పిచ్చి మొక్కలు, ముళ్లపొదలు, చెత్తాచెదారాన్ని తొలగించాలని అన్నారు. ఆమె వెంట కారోబార్ పెంబర్తి రాజు, ఆశా కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

బాల్క సుమన్‌పై పోలీసుస్టేషన్‌లో న్యాయవాదుల ఫిర్యాదు



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

సీఎం రేవంత్ రెడ్డిని దూషించిన చెన్నూర్ మాజీ ఎమ్మెల్యే బాల్కసుమన్‌పై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆదేశాల మేరకు వరంగల్ నుండి సీనియర్ న్యాయవాది నిమ్మాని శేఖర్ రావు, వరంగల్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎలుకుర్తి ఆనంద్ మోహన్‌ల ఆధ్వర్యంలో న్యాయవాదులు గురువారం సుబేదారి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదులో ఫిబ్రవరి 5న బాల్క సుమన్ సీఎంను తీవ్ర పదజాలంతో దూషించి ఆయన ప్రతిష్టను దిగజార్చేందుకు, బెదిరింపులకు పాల్పడడం తదితర క్రిమినల్ చర్యలకు పాల్పడినందున వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేయాలని న్యాయవాదులు తమ ఫిర్యాదులో పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో న్యాయ వాదులు సామంతల శ్రీనివాస్, గునిగంటి శ్రీనివాస్ గౌడ్, తీగల జీవన్ గౌడ్, పోతురాజు రవి ,సిహెచ్ రవి కుమార్ ,గన్ను హరిహర కుమార్ ,పిల్లి కార్తీక్ , సాయిని నరేందర్, చింతా నిఖిల్ కుమార్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా తుది ఓటర్ల జాబితా విడుదల



నవతెలంగాణ-సుబేదారి

హనుమకొండ జిల్లాకు సంబంధించిన తుది ఓటర్ల జాబితా ప్రచురణను గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ విడుదల చేశారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్‌హాల్‌లో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో తుది ఓటర్ జాబితా ప్రచురణపై గురువారం సమావేశమై జిల్లాకు సంబంధించిన తుది ఓటర్ల జాబితా ప్రచురణ, ఓటర్ల వివరాలతో కూడిన సీడీలను కలెక్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ హనుమకొండ జిల్లా పరిధిలోని రెండు నియోజకవర్గాలైన పరకాల, వరంగల్ పశ్చిమ నియోజకవర్గాలలో 5 లక్షల 4వేల 64మంది ఓటర్లు ఉన్నారన్నారు. ఇందులో పరకాల నియోజకవర్గంలో 2లక్షల 22వేల 266మంది ఓటర్లు ఉన్నారని, వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో 2 లక్షల81 వేల 798 మంది ఓటర్లు ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ జాబితాలో ఎన్నారై, సర్వీస్ ఓటర్లు జిల్లాలో 221మంది ఉన్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా జిల్లాలో 7లక్షల11 వేల 620 జనాభా ఉన్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో డిఆర్ఓ వై.వి గణేష్, ఎలక్షన్ విభాగం సూపరింటెండెంట్ ఎవిఎన్ వి.ప్రసాద్ రావు, వివిధ రాజకీయపార్టీల ప్రతినిధులు ఈవి శ్రీనివాసరావు, రావు అమరేందర్‌రెడ్డి, ప్రవీణ్, శ్యాం కుమార్, సయ్యద్ ఫైజుల్లా, ప్రభాకర్ రెడ్డి, రజనీకాంత్, మణి, శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

కుంభకోణంపై పూర్తి వివరాలు వెల్లడించాలి

- ఏఐఎఫ్‌డిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగార్జున



నవతెలంగాణ-హనుమకొండ

హనుమకొండ ఆర్ట్స్ కాలేజీలో జరిగిన కుంభకోణంపై ద్విసభ్య కమిటీ విచారణ చేపట్టిన పూర్తి వివరాలు ప్రభుత్వానికి వెల్లడించాలని ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున డిమాండ్ చేశారు. 2014-2015 నుంచి ఆర్ట్స్ కాలేజీలో విద్యార్థులు చెల్లించిన ట్యూషన్ ఫీజులు మాయం కావడం జరిగిందని ఆర్ట్స్అండ్‌సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్, అప్పుడు ఉన్నటువంటి అసిస్టెంట్ రిజిస్ట్రార్‌లు సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సు విద్యార్థులు నుండి రూ.15 వేలు తీసు కొని కేవలం రూ.3 వేలు మాత్రమే కాలేజ్ ఖాతాలో జమచేశారని ఆరో పించారు. ఈ కుంభకోణాన్ని విచారణ చేయడానికి 2021 ఆగస్టు 24వ తేదీన ఇద్దరితో ద్విసభ్య కమిటీ వేసి 15 రోజుల్లో విచారణ చేసి వివరాలు ఇవ్వాల్సి ఉంది కానీ ఇప్పటివరకు ఎలాంటి విచారణ చేయ కుండా కాలయాపన చేస్తున్నా కేయూ వీసీ పట్టించుకోకుండా ఈ కుంభకోణాన్ని నీరు గార్చే విధంగా వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు.

ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని ఈ కుంభకోణానికి కారకులపై చట్టరీత్యా కఠినమైన చర్యలు తీసుకోవాలని నాగార్జున డిమాండ్ చేశారు.

సభ్యత్వ నమోదును విజయవంతం చేయండి

- ఏబీఎస్‌ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఇనుగుర్తి సుధాకర్

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా


ఏబీఎస్‌ఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆ సంఘంరాష్ట్ర అధ్యక్షులు ఇనుగుర్తి సుధాకర్ పిలుపునిచ్చారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఏబీఎస్‌ఎఫ్ సభ్యత్వం తీసుకొని సంఘ బలోపేతానికి కృషి చేయాలన్నారు. అంబేద్కర్, పూలే, కాన్షీరాం ఆశయాలు సాధించడానికి, ఎస్సి, ఎస్టి, బీసీ, మైనారిటీ, పేద అగ్రవర్ణాల విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం సంఘం పోరాటం చేస్తుందన్నారు. విద్యారంగ, సామాజిక సమస్యలపై భవిష్యత్తు పోరాటాలకు కార్యాచరణ రూపొందిస్తామని అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులను, ప్రజల్ని ఏకం చేయడానికి ఏబీఎస్‌ఎఫ్ ముందుంటుందన్నారు.

సీఏ ఫౌండేషన్ ఫలితాలు విడుదల

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ఇన్స్టిట్యూట్ ఆఫ్ చార్టెడ్ అకౌంట్స్ ఆఫ్ ఇండియా 2023 డిసెంబర్‌లో నిర్వహించిన చార్టెడ్ అకౌంట్ ఫౌండేషన్ ఎగ్జామినేషన్ ఫలితాలను బుధవారం విడుదల చేశారు. కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో 562 పరీక్ష కేంద్రాలలో 1,52,595 అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. వీరిలో పురుషులు 30.19శాతం, మహిళలు 29.77 శాతంగా ఉత్తీర్ణత సాధించారు. ఈ ఫౌండేషన్ పరీక్ష ఫలితాలు **www.icai.nic.in** వెబ్ సైట్‌లో పొందుపరిచినట్లు తెలిపారు. ఈ ఫలితాలను రిజిస్ట్రేషన్ నంబర్ నమోదు చేసి వీక్షించవచ్చు అని తెలిపారు. సంకల్పంతో శ్రమిస్తే ఉపాధి పొందవచ్చు. ఉన్నత విద్యా విధానంలో పెనుమార్పులు చోటు చేసుకుంటున్న తరుణంలో స్వయం ప్రతిపత్తిని అవలంబించాలని తద్వారా ఉపాధి అవకాశాలు పొందవచ్చు. దేశవ్యాప్తంగాచార్టెడ్ అకౌంట్‌లో సంఖ్య తక్కువగా ఉన్న తరుణంలో సీఏ ఉత్తీర్ణత సాధిస్తే సులభంగా ఉపాధి పొందవచ్చని ఐసిఏఐ వరంగల్ బ్రాంచ్ చైర్మన్ రాయబారపు హరికృష్ణ తెలిపారు.

పార్లమెంట్ ఎన్నికలకు సిద్ధం కావాలి



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

రాబోయే వరంగల్ పార్లమెంట్‌కు ఎన్నికలకు సిద్ధం కావాలని టీపీసీసీ సోషల్ మీడియా స్టేట్ కో-ఆర్డి నేటర్ పట్టెం నవీన్ పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి ఆదేశాల మేరకు గురువారంజిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ కేతిడి దీపక్ రెడ్డి ఆధ్వర్యంలో వరంగల్ పార్లమెంట్ ఎన్నికలపై సోషల్ మీడియా వరంగల్ పార్లమెంట్ సెగ్మెంట్ జిల్లా, అసెంబ్లీ, మండల,డివిజన్‌కో-ఆర్డినేటర్‌లతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 2023 లో జరిగిన శాసన సభ ఎన్నికల్లో ఎలాగైతే మనం ఎమ్మెల్యేలను గెలిపించుకున్నామో, అలాగే రాబోయే ఎంపీ ఎన్నికల్లో కూడా సోషల్ మీడియా టీంకష్టపడి మనం ఎంపీలను గెలిపించుకోవాలన్నారు. డివిజన్‌లో సోషల్ మీడియా డివిజన్, బూత్ కమిటీ ఏర్పాటు చేయాలని ప్రజలను చైతన్యవంతులు చేయాలంటే సోషల్ మీడియా ప్లాట్‌ఫాం చాలా కీలకమైంది. బిజెపి బిఆర్‌ఎస్ పార్టీలు అధికారంలోకి వచ్చాక ఏం చేసారో ప్రజలకు వివరించాలి, ఇచ్చిన హామీలు విస్మరించి ఎన్నికలు వస్తున్నాయి కాబట్టి వారిని ఎదుర్కొని ఎక్కడికక్కడ సోషల్ మీడియాలో నిలదీయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సిరబోయిన సతీష్, పుట్ట తిరుపతి, సాంబరాజు, జీవన్‌రెడ్డి, దొంతుల రాజేష్, గడ్డల శివ ప్రసాద్, గణేష్, నిఖిల్‌లు పాల్గొన్నారు.

ఈనెల 16న గ్రామీణ భారత్‌బంద్, దేశవ్యాప్త సమ్మె

- అఖిలపక్ష రాజకీయ, రైతు, వ్యవసాయ, కార్మిక సంఘాల తీర్మానం



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అమలు చేస్తున్న కార్మిక, రైతాంగ, ప్రజా వ్యతిరేక విధానాల ఫలితంగా ప్రమాదంలో పడిన దేశాన్ని రక్షించుకునేందుకు ఫిబ్రవరి 16 న దేశ వ్యాప్త సమ్మె, గ్రామీణ భారత్‌బంద్‌ను జయప్రదం చేయాలని అఖిల పక్ష రాజకీయ, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల జిల్లా సదస్సు తీర్మాణం చేసింది. గురువారం హనుమకొండ రాంనగర్‌లోని సుందరయ్య భవన్‌లో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు టి.ఉప్పలయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సారంపల్లి వాసుదేవరెడ్డి అధ్యక్షతన జిల్లా సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం కన్వీనర్ బోట్ల చక్రపాణి, ఎంసీపీఐ జిల్లానాయకులు హంసారెడ్డి,న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు బాలరాజు, సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్, ఐఎన్టియుసి జిల్లా అధ్యక్షులు కూర వెంకటేశ్వర్లు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రాములు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎం చుక్కయ్య, బీకేయంయు జిల్లా కార్యదర్శి కర్రె లక్ష్మణ్, టిఎన్టియుసి జిల్లా అధ్యక్షులు ఎం.శ్యాంసుందర్, ఏఐటియుసి డిప్యూటీ జనరల్ సెక్రెటరీ మద్దేలఎల్లేష్ , ఏఐసిటియు జిల్లా కన్వీనర్ ఎమ్మెస్ రావులు మాట్లాడుతూ సంపద సష్టికర్తలుగా ఉన్న కార్మికులు, రైతులు కలిసి చేస్తున్న సమ్మె, గ్రామీణ భారత్‌బంద్ పేరుతో సంయుక్త కిసాన్ మోర్చ నాయకత్వంలో జరుగుతుందని, కేంద్ర కార్మిక సంఘాల నాయకత్వంలో పారిశ్రామిక బంద్, సమ్మెని కార్మికవర్గం చేస్తున్నదని తెలిపారు. సమ్మె దేశాన్ని రక్షించుకోవడం కోసం తప్ప జీతభత్యాల కోసం కాదని, దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు ఉచితంగా ధారాదత్తం చేస్తున్నారన్నారు.

రూ.60లక్షల కోట్ల రూపాయల జాతీయ సంపద ని అదానీ, అంబానీ లకు మోడీ కట్టబెట్టారని విమర్శించారు. దేశ ప్రజలపైన ధరల భారం వేస్తున్నారని, నిరుద్యోగ సమస్య రోజురోజుకి పెరుగుతున్నదని, ప్రభుత్వ రంగ సంస్థల ఆస్తులను అమ్ముతున్నారన్నారు. ఈ ప్రధాన సమస్యలపై చర్చ జరగనివ్వకుండా మతం,కులం,ప్రాంతం పేరున విభజన కార్యక్రమానికి మోడీ పూనుకున్నారన్నారు. మహిళలపై తీవ్రమైన దాడులు చేస్తున్న వారంతా బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్ కార్యకర్తలేనని వీరిని అరెస్ట్ చేయడం, శిక్షించడం జరగడం లేదన్నారు. వివిధ రాష్ట్రాల్లో ఉన్న ప్రతిపక్ష పార్టీల ప్రభుత్వాలను అస్థిరపరిచే పని మోడీ ప్రభుత్వం ఈ పది సంవత్సరాల కాలంలో చేసిందని కేరళ, తమిళనాడు రాష్ట్రాలలో ఉన్న గవర్నర్లు ఆ రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తూ అభివద్ధి పరిపాలనలో జోక్యం చేసుకుంటూ సమైక్య స్ఫూర్తికి విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు.

స్వాతంత్ర్య పోరాట కాలం లోనే సాధించుకున్న కార్మిక చట్టాలను పాతరేసి నాలుగు లేబర్ కోడ్ లను తెచ్చారని, ఈ లేబర్ కోడ్ ల ద్వారా పని గంటలు పెంచడం, సమ్మె చేసే హక్కును తొలగించడం, ఒకరోజు సమ్మె చేస్తే 8 రోజుల వేతనం కట్‌చేయడం, ఇష్టారాజ్యంగా కార్మికులను తొలగించడం వంటి నిర్ణయాలను లేబర్ కోడ్ ల ద్వారా మోడీ ప్రభుత్వం కార్మికులను బానిసత్వం లోకి నెడుతున్నారని అన్నారు. దేశ రాజ్యాంగాన్ని మార్చే ప్రయత్నం అత్యంత వేగంగా మోడీ ప్రభుత్వం చేస్తున్నదని అన్నారు. రైతాంగ ఉనికికే నష్టం చేసే మూడు నల్ల వ్యవసాయ చట్టాలు సుదీర్ఘ పోరాటం వల్ల రద్దైనా, దొడ్డి దోవన అమలు చేస్తున్నారనిన్నారు. రైతాంగ భూములను కార్పొరేట్ లకి అప్పగిస్తూ రైతుల పంటలకు గిట్టుబాటు ధరలను కల్పించడం లేదని, ఉపాధి హామీ చట్టానికి తూట్లు పొడుస్తున్నారని దుయ్యబట్టారు. ఈ దుర్మార్గ విధానాల నుండి దేశాన్ని రక్షించుకోవడానికి ఫిబ్రవరి 16 న దేశ వ్యాప్త సమ్మె చేస్తున్నామని,ఈ సమ్మె తో దేశాన్ని రక్షించుకుందామంటు, మోడీని గద్దె దింపుతామంటు ప్రతినబూనాలని పిలుపునిచ్చారు. అనంతరం సదస్సులో ప్రజాసంఘాల నేతలు పలు తీర్మాణాలు చేశారు. ఫిబ్రవరి 9వ తేదీ నుండి లక్ష సంతకాల సేకరణ,14న వేయి స్తంభాల గుడి నుండి కలెక్టరేట్ వరకు ద్విచక్ర వాహనాల ర్యాలీ, హనుమకొండలోని ఏకశిలా పార్కు నుండి కలెక్టరేట్ వరకు భారీ ప్రదర్శన కలెక్టరేట్ ఎదుటధర్నా, 16న మండల కేంద్రాల్లో ర్యాలీలు ధర్నాలు, రాస్తారోకోలు చేపట్టాలని తీర్మాణించారు. ఈ సమావేశంలో కార్మిక, రైతు నాయకులు గాదె ప్రభాకర్ రెడ్డి, సావిత్రి, దొడ్డిపాటి సారయ్య, బొల్లారపు సంపత్, రాజేష్, యాకయ్య, కె రవీందర్, ఓరుగంటి సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో మహాలక్ష్మి పథకం లబ్దిదారుల వివరాల సేకరణ





నవతెలంగాణ-దామెర

మహాలక్ష్మి పథకం లబ్దిదారుల సర్వేను శిక్షణ కలెక్టర్ శ్రద్ధాసుక్ల గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. మండలంలోని ఊరుగొండ, దుర్గంపేట గ్రామాల్లో ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న లబ్దిదారులు మహాలక్ష్మి పథకం కింద నమోదు కావడిన ఎల్పిజి గ్యాస్ నెంబర్లు, గ్యాస్ కంపెనీ పేర్లలో దొర్లిన తప్పులను సర్వేచేస్తున్న అధికారులను వాటి వివరాలను ఎంపీడీవో వెంకటేశ్వరరావును అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ లబ్దిదారుల ఇంటింటికి వెళ్లి పూర్తివివరాలను సేకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటేశ్వరరావు, గ్రామకార్యదర్శి, ఆశ వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు : మండలంలో మహాలక్ష్మి పథకం కొరకు దరఖాస్తు చేసుకున్న వారి ఇంటింటికి అధికా రులు చేస్తున్న సర్వేతీరును ట్రైనీ కలెక్టర్ శ్రద్ధా శుక్లా గురువారం ఆత్మకూరు, పెద్దాపూర్ గ్రామాల్లో పరిశీలించారు. గతంలో అభయహస్తం దరఖాస్తు అంద చేసినపుడు ఫారంలో గ్యాస్‌కనెక్షన్ ఏజెన్సీ, వినియోగదారుని నంబర్‌లు సరిగా రాయకపోవడం వల్ల వాటిని ఈ సర్వేలో సరి చేస్తున్నామని ట్రైనీ కలెక్టర్ తెలిపారు. సర్వే లో రేషన్ ,ఆధార్ కార్డులను, వినియోగదారుని నంబర్ లు సరిగ్గా వున్నాయో లేదో చూడాలని ట్రైనీ కలెక్టర్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎంపిడివో ఎం శ్రీనివాస్ రెడ్డి, ఎంపివో చేతన్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు యాదగిరి, రవి, వివోలు శ్రీవిద్య, జయ పాల్గొన్నారు.

శాయంపేట : కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రకటించిన ఆరుగ్యారెంటీ పథకాలలో భాగంగా మహాలక్ష్మి పథకంపై అధికారులు ఇంటింటికి వెళ్లిడాటాను సేకరిస్తున్నారు. మండల కేంద్రంలో గురువారం ఎంపీఓ రంజిత్ కుమార్ ఇంటింటికి వెళ్లి గ్యాస్ కన్స్యూమర్ నెంబర్, గ్యాస్ కంపెనీ ఏజెన్సీ వివరాలు, మొబైల్‌నెంబర్ వినియోగదారుల నుండి సేకరించి ఆన్లైన్లో వెంట వెంటనే నమోదు చేశారు. ఈ సందర్భంగా ఎంపీఓ మాట్లాడుతూ ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా ప్రజల నుండి స్వీకరించిన దరఖాస్తులను కంప్యూటర్ ఆపరేటర్లతో ఆన్లైన్లో వివరాలను పొందుపరిచామని, మహాలక్ష్మి పథకంలో మండలంలోని 24 గ్రామ పంచాయతీలలో ఐదువేల మంది గ్యాస్ వివరాల నమోదు చేయాల్సిన జాబితా రాగా, అందులో భాగంగా శాయంపేటలో 705 గ్యాస్ వినియోగదారుల ఇండ్లకు వెళ్లి వారి వద్ద నుండి గ్యాస్ కన్స్యూమర్ నెంబర్, ఏజెన్సీవివరాలు, మొబైల్ నెంబర్లు సేకరించి ఆన్లైన్లో నమోదు చేస్తున్నట్లు తెలిపారు. గ్యాస్ వినియోగదారులు కూడా తమకు సహకరించాలని కోరారు. గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు, ఏఎన్ఎం, అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు వివరాలు నమోదు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మడికొండ రత్నాకర్, అంగన్వాడీ టీచర్లు రత్నమాల, శ్వేత పాల్గొన్నారు.

వినియోగంలోకి సులబ్ కాంప్లెక్స్

- 'నవతెలంగాణ' కథనానికి స్పందన



నవతెలంగాణ-కమలాపూర్

'సులబ్ కాంప్లెక్స్ నిరుపయోగంగా మరినా పట్టించుకోని అధికారులు' అనే శీర్షిక 'నవ తెలంగాణ' పత్రికలో ప్రచురితమైంది. నవతెలంగాణ కథనానికి స్పెషల్ ఆఫీసర్ ఎంపీడీవో బాబు స్పందించి సులబ్ కాంప్లెక్స్ ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం కోసం గ్రామపంచాయతీ సిబ్బంది చేత వాటర్ ట్యాంక్‌తో నీటిని తీసుకువచ్చి సులభ్ కాంప్లెక్స్ భవనాన్ని శుభ్రం చేపించారు. ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ ఎంపిడిఓ బాబు మాట్లాడుతూ నిత్యం కమలాపూర్ నుండి హనుమకొండ హుజురాబాద్ పరకాల కు వందలాదిమంది ప్రయాణికులు వస్తూవెళుతూ ఉంటారు. ప్రయాణికుల కోసం మూత్రశాలలు, మరుగుదొడ్లు, అందుబాటులోకి తీసుకు వస్తున్నట్లు తెలిపారు. సులబ్ కాంప్లెక్స్ అందుబాటులోకి రావడంతో పలువురు హర్షం వ్యక్తం చేస్తూ నవ తెలంగాణ రిపోర్టర్ కు అభినందనలు.

బాలాజీ ఫంక్షన్‌హాల్ సీజ్



నవతెలంగాణ-హన్మకొండ

గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీకి ఆస్తిపన్ను చెల్లించలేదని మడికొండలోని బాలాజీ ఫంక్షన్ హాల్‌ను మున్సిపల్ అధికారులు మూసివేసి సీజ్ చేశారు. మడికొండ లోని బాలాజీ ఫంక్షన్ హాల్ యజమాని దాదాపు రూ.1,50,000 లు ఆస్తిపన్ను బకాయి పడ్డారు. ఫంక్షన్ హాల్ యజమాని మాజీ కార్పొరేషన్ అధికారి బక్కి సురేందర్‌ను బకాయి చెల్లించాలని అధికారులు ఎన్నిమార్లు అడిగినా చెల్లించకపోవడంతో గ్రేటర్ మున్సిపల్ అదనపు కమీషనర్ రవీందర్‌యాదవ్ ఆధ్వర్యంలో సదరు ఫంక్షన్ హాల్‌ను మూసివేసి తాళం వేసి సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలోని ప్రజలు ఆస్తి పన్ను బకాయిలను వెంటనే చెల్లించి వరంగల్ అభివద్ధికి సహకరించాలని కోరారు. బకాయిలు చెల్లించని వారు ఎంత పెద్ద వారైనా వదిలేదని హెచ్చరించారు. ఫంక్షన్ హాల్ ను సీజ్ చేసిన వారిలో ఉపకమిషనర్ జి.రవీందర్, రెవెన్యూ అధికారులు ఎ.సుదర్శన్,యూసఫ్ ద్దిన్,ఆర్‌ఐలు దేవరాజు, నవనీత్, రజనీ,అనిల్, సీజింగ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

కేరళ ప్రభుత్వం పట్ల కేంద్రం వివక్షని ఖండించండి : సీపీఎం

- డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ విగ్రహం వద్ద సీపీఎం నిరసన

నవతెలంగాణ-హనుమకొండ


కేరళ ప్రభుత్వం పట్ల బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న వివక్ష పూరిత విధానాలకు వ్యతిరేకంగా సీపీఎం అఖిలభారత కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు గురువారం హనుమకొండ అంబెద్కర్ విగ్రహం వద్ద సీపీఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం హనుమకొండ జిల్లా కార్యదర్శి బోట్ల చక్రపాణి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగం కల్పించిన రాష్ట్రాల హక్కులను కాలరాస్తుందని, ప్రతిపక్ష పార్టీల ప్రభుత్వలపై కక్షసాధింపు చర్యలకు పాల్పడుతుందన్నారు. దేశానికే పరిపాలనలో ఆదర్శంగా ఉన్న కేరళ ప్రభుత్వంపై బీజేపీ మోడీ ప్రభుత్వం రాష్ట్ర గవర్నర్ ద్వారా ప్రభుత్వ వ్యవహారాల్లో మితిమీరిన రాజకీయ జోక్యం, వివక్ష చూపిస్తుందని విమర్శించారు. గతంలో కోవిడ్ విపత్తు వచ్చినప్పటికీ సమర్ధంగా ఎదుర్కొన్న కేరళ ప్రభుత్వానికి రాష్ట్రానికి చేయాల్సిన సహాయ సహకారాలు అందించకుండా మొండి చేయి చూపిందని, అభివద్ధిని అడ్డుకుంటుందని ఆయన అన్నారు. కేరళ ప్రభుత్వం ఆదాయం ఉత్పత్తి విషయాలలో గణనీయమైన ఫలితాలు సాధిస్తున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వల్ల, రాష్ట్రంలో ఆర్థిక సంక్షోభం సృష్టించి ప్రభుత్వాన్ని కూల్చివేసే ప్రయత్నం చేస్తుందని ఆయన అన్నారు. బిజెపి ఇతర ప్రభుత్వాల పట్ల కేంద్రంలోని మోడీ ప్రభుత్వం మొండి వైఖరిని దేశంలోని ప్రజాస్వామ్య వాదులు అందరూ వ్యతిరేకించాలని ఈ సందర్భంగా కోరారు.

ఈ నిరసన కార్యక్రమంలో సిపిఎం హనుమకొండ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.చుక్కయ్య, టి.ఉప్పలయ్య, జిల్లా కమిటీ సభ్యులు గొడుగు వెంకట్, మంద సంపత్, జి.రాములు, డి.భాను నాయక్, నాయకులు ఎస్.కిషోర్, యాకయ్య, వల్లెపు లింగమూర్తి, రాజు, కుమార్, పుల్ల అశోక్, ఓరుగంటి సాంబయ్య, కొమురెల్లి, కూస రాజేష్, జగన్, ఎం.రమాదేవి, విజయ, సునీత, సమ్మక్క,లచ్చమ్మ ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.



ఐనవోలు : కేరళ సిపిఎం వామపక్షాల ఆధ్వర్యంలో నడుస్తున్న ప్రభుత్వంపై కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలు మానుకొని ఆ రాష్ట్రానికి అన్ని రకాల సహకారం అందించాలని సిపిఎం పార్టీ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. గురువారం కేరళ వామపక్ష ప్రభుత్వంపై కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా సిపిఎం కేంద్ర కమిటీ పిలుపుమేరకు ఐనవోలు మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని తెలంగాణ విగ్రహం దగ్గర నిరసన కార్యక్రమం జరిగింది. ఈ నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం పార్టీ ఐనవోలు మండల కార్యదర్శి కాడబోయిన లింగయ్య మాట్లాడుతూ కేరళ ప్రభుత్వంపై కేంద్రంలోని బిజెపి కక్షపూరిత అణచివేత ధోరణి కొనసాగిస్తుందని విపక్ష రాష్ట్ర ప్రభుత్వాల పట్ల కేంద్రం విద్వేషపూరిత వైఖరిని అనుసరించడం సరికాదని అన్నారు. ఈ విధానాలను వెంటనే ఉపసంహరించుకుని రాష్ట్రాల అభివద్ధికి కేంద్రం ఇవ్వవలసిన అన్నిరకాల నిధులను విడుదల చేసి అభివృద్ధికి సహకరించాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు దష్టేట రామ్ కుమార్, పోచమ్మ, సజన, రాజమణి, కొమురయ్య, బొమ్మ కంటి యాకయ్య పద్మ మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

వాణిజ్య శాస్త్రంలో వనజకు డాక్టరేట్



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

కాకతీయ విశ్వవిద్యాలయం వాణిజ్య శాస్త్రం పరిశోధకురాలు అంబోజి వనజ డాక్టరేట్ సాధించారు. కాగా కేయూ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య మల్లారెడ్డి డాక్టరేట్‌ను ప్రకటించారు. 'ఆర్గనైజేషనల్ క్లైమేట్ ఇన్ సర్వీస్ సెక్టార్-ఏ స్టడీ ఆఫ్ సెలక్ట్ హెల్త్ కేర్ యూనిట్స్ ఇన్ తెలంగాణ స్టేట్' అనే అంశంపైన సమర్పించిన సిద్ధాంత గ్రంథానికి డాక్టరేట్‌కుఎంపికైయ్యారు. వరంగల్ చెందిన వనజ కేయూ వాణిజ్యశాస్త్రం ఆచార్యులు డాక్టర్ సత్యావతి పర్యవేక్షణలో పరిశోధన పూర్తి చేశారు. ఈ సందర్భంగా వనజ మాట్లాడుతూ తనకు డాక్టరేట్ ఇవ్వడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఇందుకు సహకరించిన ఆచార్య బందానికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

నూతన సీఐగా ఆర్.సంతోష్



నవతెలంగాణ-ఆత్మకూరు

ఉమ్మడి వరంగల్ జిల్లాలోని సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్‌లను ప్రభుత్వం బదిలీ చేసింది.. అందులోని భాగంగానే ఆత్మకూరు పోలీస్‌స్టేషన్‌లో సిఐగా విధులు నిర్వహించిన డి.రవిరాజు, వీఆర్ వరంగల్ కు బదిలీపై వెళ్ళగా, ఆయన స్థానంలో ఆత్మకూరు సీఐ గా ఆర్.సంతోష్ గురువారం సాయంత్రం భాధ్యతలు చేపట్టారు. మండలంలో శాంతి భద్రతలకు ఆటంకం కలిగించోద్దని, పోలీసులకు నాయకులు, ప్రజలు సహకరించాలని సీఐ సంతోష్ కోరారు.

పరకాల సీఐగా అబ్బయ్య



నవతెలంగాణ-పరకాల

ఉమ్మడి జిల్లా పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిఐల బదిలీలో భాగంగా పరకాలకు నూతన సీఐగా గురువారం అబ్బయ్య బాధ్యతలు చేపట్టారు. పరకాలలో సీఐగా విధులు నిర్వర్తిస్తున్న జి.వెంకటరత్నం ఖమ్మంకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా సీఐగా బదిలీపై వచ్చిన అబ్బయ్యకు బాధ్యతలు అప్పగించారు. అనంతరం సిఐ గా బాధ్యతలు చేపట్టిన అబ్బయ్య మాట్లాడుతూ చట్టానికి అందరూ సమానులే అని, ప్రజలకు రక్షణ కల్పించడమే నా బాధ్యతగా విధులు నిర్వర్తిస్తానంటూ తెలిపారు. అనంతరం ఏసిపి కిషోర్ కలిసి పుష్పగుచ్చం అందజేశారు.

క్రీడలతోనే మానసిక ఉల్లాసం : ఎస్సై దేవేందర్



నవతెలంగాణ-శాయంపేట

క్రీడలతోనే మానసిక ఉల్లాసం కలుగుతుందని ఎస్సై దేవేందర్ అన్నారు. మండల కేంద్రంలోని మహా త్మా జ్యోతిబాపూలే బాలుర గురుకుల పాఠశాల విద్యా ర్థుల క్రీడా మైదానంలో విద్యార్థులకు లాంగ్ జంప్, హై జంప్ ప్రాక్టీస్ కోసం గురువారం ఎస్సై దేవేందర్ తన సొంత ఖర్చుతో ఇసుక ఏర్పాటు చేయించి, దగ్గరుండి విద్యార్థులతో ప్రాక్టీస్ చేయించారు. ఈ సందర్భంగా ఎస్ఐ దేవేందర్ మాట్లాడుతూ విద్యార్థుల సౌ కర్యార్థం గ్రామపంచాయతీ అధికారులతో మాట్లాడి మైదానంలో లైట్స్ ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని సూచించారు. విద్యార్థులు ఇష్టపడి చదు వుకొని ఉన్నత స్థాయిలో స్థిరపడి కన్న తల్లిదండ్రులకు పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆ కాంక్షించారు. పదవ తరగతి విద్యార్థులు పరీక్షలు సమయం సమీపిస్తున్నందున ఒత్తిడికి లోను కాకుండా స్వేచ్ఛగా, భయం లేకుండా చదివాలని, పరీక్షలకు మానసికంగా సంసిద్ధం కావాలని సూచించారు. క్రీడల ప్రాక్టీస్ కు తన పూర్తి సహకారం అందిస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ మోతే రాజ్ కుమార్, పీఈటి సతీష్ , విద్యార్థులు పాల్గొన్నారు.

11న ఉమ్మడి గురుకుల ప్రవేశ పరీక్ష

నవతెలంగాణ-పర్వతగిరి

తెలంగాణ రాష్ట్ర వుమ్మడి గురుకుల పాఠశాలల్లో ఈనెల 11న ప్రవేశ పరీక్ష నిర్వహించడం జరుగుతుందని జిల్లా సమన్వయ అధికారి ఆర్.సమ్మయ్య గురువారం తెలిపారు.ఈ పరీక్ష జిల్లాలోని 8 కేంద్రాల్లో ఉదయం 11గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులు ఉదయం 10గంటల వరకు తమ పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని తెలిపారు.

బోరు బావుల వద్ద రాగి వైరు చోరీ



నవతెలంగాణ-లింగాలగణపురం

మండల కేంద్రంలోని నెల్లుట్ల నాగారం లింగాలగణపురం గ్రామాల శివారులోని వ్యవసాయ బోర్లు బావుల వద్ద బుధవారం రాత్రి గుర్తు తెలియని దొంగలు కాపర్ వైర్లను కత్తిరించుకొని వెళ్లినట్లు రైతులు తెలిపారు. సుమారు 15 మంది రైతులకు సంబంధించిన రైతుల వైర్లు ఎత్తుకెళ్లినట్లు రైతులు కేమిడి శ్రీశైలం, మేడ తిరుమల్లయ్య, జ్యోతి, స్వామి తెలిపారు. రాగి వైర్లు దొంగలను పట్టుకుని కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

11న జిల్లా స్థాయి సబ్ జూనియర్ బాలబాలికల కబడ్డీ జట్టు ఎంపికలు

నవతెలంగాణ-జనగామ

ఈనెల 11న జిల్లాస్థాయి సబ్ జూనియర్ బాల బాలికల కబడ్డీ జట్టు ఎంపికలు జరుగుతాయని జనగామ జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ వై.కుమార్ గౌడ్, తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి, జిల్లా ప్రధాన కార్యదర్శి తోటకూరి గట్టయ్య యాదవ్‌లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 11న మధ్యాహ్నం స్థానిక ధర్మ కంచ మినీ స్టేడియంలో ఎంపికలు నిర్వహిస్తామని తెలిపారు. జనగామ జిల్లా కబడ్డీ జట్టుకు ఎంపికైన బాల బాలికలు 16 నుండి 19 వరకు సూర్యాపేట జిల్లాలో నిర్వహించే 33వ రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలలో జనగామ జిల్లా తరపున పాల్గొంటారని తెలిపారు. జిల్లాస్థాయి ఎంపిక పోటీలకు పాల్గొనే బాలురు, బాలికలు 55 కేజీల లోపు బరువు, 2008 తర్వాత జన్మించి ఉండాలని తెలిపారు. క్రీడాకారులు ఆధార్ కార్డు తప్పనిసరిగా తీసుకురావాలన్నారు. వివరాలకు 9441636095, 8919073358, 9010255898 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని తెలిపారు.



క్షేత్ర స్థాయిలో పర్యటించి పూర్తి వివరాలను సేకరించండి

- సర్వే కార్యక్రమాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

నవతెలంగాణ-జనగామ

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన దరఖాస్తుల పూర్తి వివరాల సేకరణ క్షేత్రస్థాయిలో సక్రమంగా సేకరించాలని జిల్లా కలెక్టర్ శివలింగయ్య అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ శివలింగయ్య జనగామ మండలంలోని పెంబర్తి గ్రామంతో పాటు మున్సిపాలిటీ పరిధిలోని మూడో వార్డులో సిబ్బంది స్వీకరిస్తున్న సమాచార కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా మహాలక్ష్మి పథకం గ్యాస్ కోసం తప్పుగా నమోదు చేసిన దరఖాస్తు చేసుకున్న వారి యొక్క వివరాలను క్షేత్రస్థాయిలో ఇంటింటికి తిరిగి గ్యాస్ డెలివరీ రిసిప్ట్‌లో ఉన్న కస్టమర్ (ఖాతా నెంబర్) పూర్తి వివరాలను సేకరించి స్పష్టమైన సమాచారం ప్రజాపాలన ప్రత్యేక యాప్‌లో నమోదు చేయాలని సంబంధిత సిబ్బందిని ఆయన ఆదేశించారు. ప్రత్యేక పారిశుద్ధ్య వారోత్సవాల కార్యక్రమాలను షెడ్యూల్ ప్రకారం ప్రత్యేక అధికారులు, గ్రామస్థాయి సిబ్బంది ఆ కార్యక్రమాలను నిర్వహించాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేశ్ కుమార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ రోహిత్ సింగ్, జనగామ ఆర్డిఓ మురళీ కృష్ణ, డిసిఎస్ఓ రోజా రాణి తదితరులు పాల్గొన్నారు.

అత్యంత ప్రమాదకరంగా రోడ్డు..?

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

అధికారుల నిర్లక్ష్యమో..? నిర్మాణంలో లోపమో..? తెలియదు కానీ ఆ రోడ్డు ప్రయాణికులకు అత్యంత ప్రమాదకరంగా మారింది. ఆ రోడ్డువెంట భారీ వాహనాలు ప్రయాణిస్తుంటాయి. కానీ అక్కడ జరిగిన మానవ తప్పిదాలను సరిదిద్దే ప్రయత్నాలు ఏ మాత్రం జరగడం లేదు. ఇందుకు ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయ లోపం ఏ కారణంగా స్థానికంగా చెప్పుకుంటున్నారు. జిల్లా సచివాలయానికి (కలెక్టరేట్) అత్యంత సమీపంలో రెండు జాతీయ రహదారులు కలిసే చోట రోడ్డు నిర్మాణంలో కనీస ప్రమాణాలు పాటించకపోవడం వల్లనే ఈ దుస్థితి ఏర్పడిందంటున్నారు. హైదరాబాద్ నుండి మధ్యప్రదేశ్‌లోని భూపాలపట్నం వెళ్లే జాతీయ రహదారిని కలెక్టరేట్‌కు సమీపంలో 365 (బి)జాతీయ రహదారి క్రాస్ చేస్తుంది. రెండు జాతీయ రహదారులు కలిసిన చోట మానవ సంచారం, వాహనాల రద్దీ ఎక్కువగా ఉన్న దగ్గర అండర్ పాస్ ఏర్పాటు చేస్తుంటారు. కానీ ఇక్కడ ఫ్లై ఓవర్‌ని నిర్మించారు. ఉత్తర-దక్షిణ భారతదేశాన్ని అనుసంధానం చేయడంలో ఈ రోడ్డు కీలకంగా ఉందని, చెన్నై-ముంబై రహదారిలో సూర్యాపేట నుండి సిద్దిపేట మీదుగా ప్రయాణిస్తే దాదాపు 300 కిలోమీటర్ల దూరం తగ్గుతుందని డ్రైవర్లు చెప్తుంటారు. జనగామకు అత్యంత సమీపంలో ఉన్నప్పటికీ లింగాలగణపురం నెల్లుట్ల గ్రామ పరిధిలో ఈ రెండు రహదారులు క్రాస్ అవుతుంటాయి.

ఫ్లైఓవర్ ఎక్కేటప్పుడు-దిగేటప్పుడు జర జాగ్రత్త

నెల్లుట్ల గ్రామ పరిధిలో కలెక్టరేట్‌కు అత్యంత సమీపంలో నిర్మించిన ఈ ఫ్లై ఓవర్ ఎక్కే సమయంలో, దిగేటప్పుడు అత్యంత జాగ్రత్తతో పాటు అప్రమత్తంగా ఉండాలి. నెల్లుట్ల గ్రామం వైపు నుండి జనగామకు వచ్చే దారిలో ఫ్లైఓవర్ ఎక్కుతున్న ప్రారంభంలోనే గ్రామాన్ని ఆనుకుని గణేష్ టౌన్ షిప్ పేరుతో కొత్త కాలనీ వెలిసింది. ఇక్కడ దాదాపు 120 కుటుంబాలకుపైగా నివాసం ఉంటున్నాయి. కాలనీవాసులు జనగామకు రాకపోకలకు ఈ ఫ్లైఓవర్ మీదుగానే వెళ్లాల్సి ఉంటుంది. మరో ప్రత్యామ్నాయం లేదు. జనగామ నుండి కాలనీకి వచ్చేందుకు ఫ్లైఓవర్ దిగగానే జాతీయ రహదారిని దాటి వెళ్లాల్సి ఉంటుంది. ఇది అత్యంత ప్రమాదకరం. ఇప్పుడు మేడారం సమ్మక్క సారక్క జాతరకు రద్దీ పెరుగుతున్నందున ఫ్లైఓవర్ దిగగానే కుడివైపు తిరిగే సమయంలో అప్రమత్తంగా వ్యవహరించాల్సిందే. అంతే కాకుండా సూర్యాపేట వైపు నుండి వస్తున్న వాహనాలు మేడారం వైపు వెళ్లేందుకు ఫ్లైఓవర్ ఎక్కి దిగగానే కుడి వైపుకు తిరగాల్సి ఉంటుంది. ఇది అత్యంత ఇరుకు ప్రాంతం. చిన్న చిన్న కార్లు సైతం ఒకేసారి కుడివైపుకు తిరగలేని పరిస్థితుల్లో అక్కడ దారి ఉంది. జనగామ ట్రాఫిక్ పోలీసులు కానీ ఇటు లింగాలగణపురం పోలీసులు కానీ లేక రవాణా శాఖ అధికారులు కానీ ప్రత్యేక చొరవ తీసుకొని నెల్లుట్ల ఫ్లైఓవర్ వద్ద వేగాన్ని వాహనాల వేగాన్ని నియంత్రించే చర్యలు తీసుకోవలసిన అవసరం ఎంతో ఉంది. మరి సంబంధిత శాఖల అధికారులు ఏ మేరకు స్పందిస్తారో..?! వేచి చూడాల్సిందే..!?

చాలా ప్రమాదకరంగా ఉంది : గుర్రం బాలరాజు గౌడ్



గణేష్ టౌన్షిప్ నుండి అటు జనగామ కానీ ఇటు నెల్లుట్ల కానీ వెళ్లేందుకు ఇక్కడే క్రాస్ చేయాల్సి ఉంటుంది. వేరే ప్రత్యామ్నాయం లేదు. ఇక్కడ వేగ నియంత్రణ చర్యలు తప్పనిసరి. సమ్మక్క-సారలమ్మ జాతర సమీపిస్తున్న దృశ్య పెరుగుతున్న రద్దీని ఫ్లైఓవర్ వద్ద క్రమబద్ధీకరించాల్సిన అవసరం ఉంది. సూర్యాపేట వైపు నుండి వచ్చే వాహనాలు హనుమకొండ వైపు వెళ్లేందుకు కుడివైపుకు మలుపు తిరుగుతున్న చోట వాహనాల రాకపోకలకు ఇబ్బందికరంగా ఉంది.



డివైడర్లను ఏర్పాటు చేయాలి : చిట్ల తిరుమలరెడ్డి



హైదరాబాద్-భూపాలపట్నం జాతీయ రహదారి మీదుగా ఆర్టీసీ కాలనీ వద్ద నిర్మించిన ఫ్లైఓవర్‌కు ఇరువైపులా డివైడర్లను ఏర్పాటు చేయాలి. ఫ్లైఓవర్‌కు ఇరువైపులా కూడా దిగగానే కుడివైపుకు రోడ్డు క్రాస్ చేయాల్సి ఉంది. గణేష్ టౌన్ షిప్‌లో నివాసం ఉండే కాలనీ వాసులు ఉద్యోగాల కోసం, ఉపాధి కోసం, వివిధ అవసరాల కోసం నిత్యం జనగామకు వెళ్లివస్తుంటారు. జనగామ నుండి తిరుగు ప్రయాణంలో టౌన్షిప్‌లోకి వెళ్లేందుకు వేగాన్ని నియంత్రించే ఎలాంటి ఏర్పాట్లు లేవు.

యూటర్న్ ఓపెన్ చేయాలి : కుర్రెముల లక్ష్మీనారాయణ



జనగామ నుండి గణేష్ టౌన్షిప్‌లోకి కుడివైపుకు తిరుగుతున్న చోట ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. బ్రిడ్జి దిగగానే ఓపెన్ ఉన్న స్థలాన్ని భారీ కేడ్లతో మూసివేసి కొద్ది దూరంలో ఉన్న యూటర్న్ ఓపెన్ చేయాలి. ఇప్పటికే ఇక్కడ పలు ప్రమాదాలు జరిగాయి. యూటర్న్ ఓపెన్ చేస్తేనే అందరికీ ఉపయోగకరంగా ఉంటుంది.

రాష్ట్ర స్థాయి చెకుముకి పోటీలకు సిద్ధం : డీఈవో రాము

నవతెలంగాణ-జనగామ

జనగామ జిల్లా కేంద్రంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే రాష్ట్ర స్థాయి చెకుముకి పోటీలకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు జిల్లా విద్యాధికారి రాము తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఏకశిల బీఈడీ కాలేజీలో డిఇఒ ఏర్పాట్లను పరిశీలించారు. జెవివి జిల్లా అధ్యక్షుడు మర్రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో డియు పాల్గొని మాట్లాడారు. జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా జనగామలో మొదటి సారి సైన్స్ సంబరాలు నిర్వహించుకోవడం సంతోషకరమన్నారు. పోటీల విజయవంతానికి విద్యా శాఖ సంపూర్ణ సహకారం అందిస్తుందని తెలిపారు. రాష్ట్రంలోని 33 జిల్లాల నుండి హాజరయ్యే విద్యార్థులు, గైడ్ టీచర్స్, తల్లిదండ్రులకు 3 రోజుల పాటు భోజన వసతి సౌకర్యం కల్పించడం జరుగుతుందని తెలిపారు. జెవివి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనాథ్ మాట్లాడుతూ 9న సైన్స్ సంబరాలు ప్రారంభమవుతాయన్నారు. ప్రారంభ కార్యక్రమానికి విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్ర వెంకటేశం, ఎన్ఐటి మాజీ డైరెక్టర్, డాక్టర్ శశికిరణ్, జిల్లా కలెక్టర్ శివలింగయ్య, నిట్ వరంగల్ ప్రొఫెసర్ రామచంద్రయ్య, లక్ష్మారెడ్డి, ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ ఆదినారాయణ, బిఎస్ రెడ్డి, కోయ వెంకటేశ్వరరావులు హాజరు కానున్నారని తెలిపారు. సమాజంలో ఉన్నఅపోహలకు సైన్స్ సమాధానాలు తెలుసుకోవాలనుకునే వారు, సైన్స్‌ను అభి మానించే విద్యార్థులు, తల్లిదండ్రులు అందరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో జెవివి జిల్లా ప్రధాన కార్యదర్శి రవీందర్, ఉపాధ్యక్షులు ఆకుల శ్రీనివాసరావు, కోశాధికారి లక్ష్మణ్, బా ధ్యులు బాలరాజు, శ్రీనివాసాచారి, శోభన్ రెడ్డి, సుధీర్ రెడ్డి, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.





జనగామ సీఐ శ్రీనివాస్‌కు ఆత్మీయ వీడ్కోలు

నవతెలంగాణ-జనగామ

గత రెండు సంవత్సరాలుగా జనగామ ఎస్‌హెచ్ఓ (సిఐ)గాపని చేసిన ఎలబోయిన శ్రీనివాస్‌కు జనగామ పోలీస్ స్టేషన్ సిబ్బంది అధికారులు ఆత్మీయ వీడుకోలు పలికారు. బదిలీపై రఘునాథ్‌పల్లి సీఐగా వెళుతున్న శ్రీనివాస్‌కు గురువారం స్థానిక పోలీస్ స్టేషన్లో పోలీస్ సిబ్బంది, ఎస్సైలు శాలువాలు పూలమాలతో సత్కరించి వీడుకోలు పలికారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ 2022 ఏప్రిల్11న జనగామ ఎస్‌హెచ్‌వోగా విధుల్లో చేరానని పేర్కొన్నారు. నాటి నుంచి నేటి వరకు తనను ప్రోత్సహించిన ఉన్నతాధికారులు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే విధుల్లో తోడుగా నిలిచిన అధికారులు, ఎస్సైలు, ఏఎస్సైలు, హెడ్‌కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లు, ఇతర సిబ్బంది సహకారాన్ని తాను ఎప్పటికీ మరువలేనిదని పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలో అన్ని శాఖల అధికారులు ఎంతో సహకరించారని, శాంతి భద్రతల పరిరక్షణలో సహకరించిన పార్టీల నాయకులు, కార్యకర్తలతో పాటు మీడియా మిత్రులు అన్నివర్గాల ప్రజలకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రతీ పోలీసు బాధ్యతగా వ్యవహరించి విధులు నిర్వహించాలని తమ సిబ్బందికి సూచించారు. ఈకార్యక్రమంలో ఎస్సైలు సృజన్ కుమార్, అరుణ్ కుమార్, తిరుపతి, శ్వేత పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సీఐగా బాధ్యతలు చేపట్టిన శ్రీనివాస్ యాదవ్

నవతెలంగాణ-రఘునాథపల్లి



జనగామ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా గురువారం ఎల్లబోయిన శ్రీనివాస్ యాదవ్ పదవి బాధ్యతలను స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన శ్రీనివాస్ రెడ్డి వరంగల్ ఐటికీ బదిలీ అయ్యారు. జనగామలో పని చేసిన శ్రీనివాస్ యాదవ్‌కు రఘునాథపల్లిలో పోస్టింగ్ ఇవ్వడంతో పదవీ బాధ్యతలు చేపట్టారు. సిఐ మాట్లాడుతూ శాంతి భద్రత పరిరక్షణ కోసం ప్రతీ ఒక్కరు సహకరించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



ప్లాస్టిక్‌పై తోటి విద్యార్థుల అవగాహన

నవతెలంగాణ-బచ్చన్నపేట

తెలంగాణలో ఆసియా ఖండంలోని రెండో అతిపెద్ద జాతర అయిన మేడారం సమ్మక్క సారక్క గిరిజన జాతరలో కోట్లాదిగా పాల్గొను వారికి ప్లాస్టిక్ పై అవగాహన కల్పించేందుకు మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ స్కూల్లో చదువుతున్న విద్యార్థినిలకు ఆ పాఠశాలలోనే చదువుతున్న విద్యార్థులు స్థానికంగా పాల్గొనే రాజకీయ నాయకుల జిల్లా పరిషత్ నమూనా సమావేశం ఆధారంగా విద్యార్థులకు వివరించారు. జాతరలో ప్లాస్టిక్ ఉపయోగించడం వల్ల కలిగే అనర్థాల గురించి వివరించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆర్టీసీ బస్సులో సురక్షితంగా ప్రయాణం సాగుతుందని ప్లాస్టిక్ వాడడంతో జరిగే భూ, నీటి కాలుష్యం కలగకుండా ఉండడానికి తీసుకోవలసిన జాగ్రత్తలను తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్, ఎమ్మెల్యే, ఎంపీ, జెడ్పి సీఈవో, జెడ్పీటీసీల మీడియా మిత్రుల పాత్రలు పోషించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రత్యేక అధికారిని ఎస్.గీత, గైడ్‌టీచర్స్ సంధ్య, సుమలతలు పాల్గొన్నారు.

'నవతెలంగాణ' కథనానికి స్పందించిన కలెక్టర్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

రెండు రోజుల క్రితం **'నవతెలంగాణ'** దినపత్రికలో ప్రచురితమైన కంపు కొడుతున్న కలెక్టరేట్ అనే శీర్షికతో ప్రచురితమైన కథనానికి జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య స్పందించారు. రెండో లిఫ్టు ఎదురుగా ఉన్న చెత్తాచెదారం తొలగించేందుకు కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకున్నారు.





గిరిజన సాంప్రదాయాల ప్రకారం మేడారం జాతర

- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నవతెలంగాణ-ములుగు

గిరిజన సాంప్రదాయాల ప్రకారం మేడారం మహా జాతరను అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. గురువారం మేడారంలోని హరిత హోటల్ సమావేశ మందిరంలో మీడియా ప్రతినిధులతో మీడియా ఇంటరాక్షన్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాతరలో గిరిజన సాంప్రదాయాలు ఉట్టిపడేలా రద్దీ ప్రాంతాలలో గిరిజన ప్రత్యేక పెయింటింగ్స్ ఏర్పాటు చేయడం జరిగిందని, జాతరలో నిరంతరం పారిశుధ్య పనులు జరిగిన నాలుగువేల మంది పారిశుధ్య కార్మికులను అందుబాటులో ఉంచామని, వీరితోపాటు ఐటిసి, సింగరేణి, సంస్థల ద్వారా ఏర్పాటు చేసిన ప్రత్యేక యంత్రాల ద్వారా కూడా పారిశుధ్య పనులు చేయడం జరుగుతుందని తెలిపారు. యానిమల్ కంపోజ్, టాయిలెట్ వేస్టేజ్ ప్రాసెసింగ్ చేయడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని,జాతరలోవేస్టేజ్ గల్పర్స్ సంఖ్య పెంచామన్నారు. ఆర్డబ్ల్యూఎస్ ఆధ్వర్యంలో 14 క్లస్టర్, 279 యూనిట్స్ ద్వారా 5,532 టాయిలెట్స్ ఏర్పాటు చేయడం జరిగిందని నూతనంగా 230 కొత్త బోర్ వెల్స్‌ను ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. ఇరిగేషన్ శాఖ ఆధ్వర్యంలో జంపన్న వాగు లో తట్టు ప్రాంతాల్లో, రద్దీ ప్రదేశాల్లో గజ ఈతగాలను ఏర్పాటు చేశామని, జాతర సమయంలో 14-16న లక్నవరం సరస్సు నుంచి నీటిని విడుదల చేయడం జరుగుతుందన్నారు. జాతరకు వచ్చే భక్తులకు వైద్యశాఖ నుంచి 30 ప్రత్యేక హెల్త్ క్యాంప్స్ అంబులెన్స్‌ను ఏర్పాటు చేశామని, ఆర్టిసి మహిళ సిబ్బందికి టికెట్ కౌంటర్స్ వద్ద ప్రత్యేక వసతి సదుపాయాలు ఏర్పాటు చేయడం జరిగిందని జాతరకు వచ్చే భక్తులకు 6000 బస్సులు అందుబాటులో ఉంటాయని తెలిపారు.

జిల్లా ఎస్పీ శబరిష్ మాట్లాడుతూ పోలీస్ ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు జాతరలో 14 వేల పోలీస్ సిబ్బందిని ఏర్పాటు చేశామని తెలిపారు. జాతరలో ప్రత్యేక ప్రణాళికల ద్వారా ట్రాఫిక్, క్రైమ్, భక్తుల రద్దీ కంట్రోల్ చేయడం జరుగుతుందని, వనదేవతలను తీసుకొచ్చే సమయంలో భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుందని రోప్ పార్టీ ద్వారా దేవతల ప్రతిష్టకు భంగం కలగకుండా క్రౌడ్ కంట్రోల్ చేయడానికి ప్రత్యేక టెక్నాలజీ ఉపయోగిస్తున్నట్లు తెలిపారు. జాతరలో 500 సీసీ కెమెరాలు కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా పరిశీలిస్తామని, వీఐపీ, వీవీఐపీల దర్శనంవల్ల సామాన్య భక్తులకు ఏలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా చూస్తామని జాతరకు సీఎం రేవంత్ రెడ్డి వచ్చే అవకాశం ఉన్నందున పటిష్ట భద్రత ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ అంకిత్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.శ్రీజ, ఏటూరునాగారం అదనపు ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, దేవాదాయ శాఖ అధికారి రాజేందర్ పాల్గొన్నారు.

జయశంకర్ ములుగు - భూపాలపల్లి

వాహన వినియోగదారులకు సౌకర్యాలు కల్పించండి

- వినియోగదారుల సమాఖ్య అధ్యక్షులు చల్లగురుగుల మల్లయ్య



నవతెలంగాణ-ములుగు

ములుగు జిల్లా కేంద్రంలో గల పెట్రోల్ బంకుల్లో గాలిచెకింగ్, టోల్ ప్లాజా వద్ద మరుగుదొడ్లు, వాహన వినియోగదారులకు సరైన సౌకర్యాలు కల్పించాలని ఉమ్మడి భూపాలపల్లి జిల్లా వినియోగదారుల సమాఖ్య అధ్యక్షులు చల్లగురుగుల మల్లయ్య, సమాఖ్య కోశాధికారి సంగ రంజిత్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో కోరారు. మేడారం మహాజాతర, వేసవి కాలం సమీపిస్తున్న సందర్భంలో వినియోగదారులకు సరైన సౌకర్యాలు కల్పించాలని కోరారు. జాతీయ రహదారిపై రాత్రి పగళ్లు ప్రయాణం చేసే వాహన దారులు ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రతి పెట్రోల్ బంకులో వాహనదారులకు ఏయిర్ కంప్రెషర్ ఉపయోగంలో ఉండాలి. మరుగుదొడ్ల సౌకర్యం, తాగు నీటి వసతి కనీస సౌకర్యాలు తప్పనిసరిగా కల్పించాలనే నిబంధనలతో పెట్రోలియం కంపెనీలు అనుమతి ఇస్తే నామమాత్రమైన సౌకర్యాలు కల్పిస్తూ ఆయిల్ కంపెనీల సూచనలను బంకుల నిర్వాహకులు పట్టించుకోవడం లేదని, టోల్ ప్లాజా వద్ద గల మరుగుదొడ్లను వాహనదారులు వినియోగించుకునే విధంగా లేవని, నీటి సౌకర్యం, కరెంటు సరిగా కల్పించాలని కోరారు.

ఉచిత విద్యుత్ కోసం ధృవీకరణ పత్రాలు అందజేయాలి

- ఎన్పీడీసీఎల్ ఎస్ఈ మల్సూర్

నవతెలంగాణ-తాడ్వాయి

గృహ జ్యోతి పథకం ద్వారా నెలకు 200 యూనిట్లు ఉచితంగా పొందేందుకుగాను విద్యుత్ వినియోగదారులు రేపటి నుంచి మీ ఇంటి వద్దకు వచ్చే మీటర్ రీడరు (బిల్లు కొట్టే వారికి) నమోదు చేసుకునే వారికి రేషన్ కార్డు (బియ్యం కార్డు), ఆధార్ కార్డులను చూపించి మీ యొక్క సర్వీస్ నెంబర్‌ను అనుసంధానం చేయుటకు సహకరించాలని ఎన్పీడీసీఎల్ ఎస్ఈ మల్సూర్ నాయక్ తెలిపారు. గురువారం మేడారంలో విలేకరులతో మాట్లాడుతూ గృహ జ్యోతి పథకం ద్వారా నెలకు 200 యూనిట్లు ఉచితంగా పొందేందుకుగాను విద్యుత్ వినియోగదారులు పైన పత్రాలు అందజేయాలని విజ్ఞప్తి చేశారు. ఒకవేళ అనివార్య కారణాల వలన సిబ్బంది రానప్పుడు, మీ దగ్గరలోని అందుబాటులో ఉన్న విద్యుత్ సహాయ ఇంజనీర్ కార్యాలయంలో లేదా విద్యుత్ సహాయ గణక అధికారి కార్యాలయంలో వివరాలను ధృవీకరించుకోవాలని తెలిపారు. దీనిని విద్యుత్ వినియోగదారులు ప్రతీ ఒక్కరూ తప్పకుండా సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



మేడారంలో భక్తుల కోలాహలం

నవతెలంగాణ-తాడ్వాయి

ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారంలో భక్తుల రద్దీ రోజు రోజుకీ పెరుగుతోంది. జాతరలో ముందస్తుగా భక్తులు సమ్మక్క, సారలమ్మ దేవతలను దర్శించుకుంటున్నారు. ప్రతీ బుధ, గురు, ఆదివారం లక్ష నుండి మూడు లక్షల మందికిపైగా అమ్మ అమ్మవార్లను దర్శించుకుని మొక్కులు తీర్చుకుంటున్నారు. దూర ప్రాంతాలనుండి వ్యయ ప్రయాసలకోర్చి వచ్చిన భక్తులు అమ్మవార్ల గద్దెల వద్ద మొక్కులు చెల్లించే సమయంలో గద్దెల వద్ద భక్తుల రద్దీతో మొక్కులు చెల్లించలేక పోతున్నామని అవేదన వ్యక్తం చేస్తున్నారు. సమ్మక్క సారలమ్మ గద్దెల వద్ద బయటికి వెళ్ళే గ్రిల్స్ ద్వారా లోపలికి రావడంతో ఒకింత తోపులాట జరుగుతోంది. తల్లుల గద్దెల వద్ద పోలీసులు భక్తుల రద్దీ నియంత్రించపోవడంతో దర్శనం ఇబ్బందిగా మరి తోపులాట జరుగుతుందని భక్తులు అసహనానికి గురవుతున్నారు.



రాష్ట్ర స్థాయిలో వర్షినికి తృతీయ బహుమతి

నవతెలంగాణ-గూడూరు

మండలంలోని అరవింద పాఠశాలలో 7వ తరగతి చదువుతున్న కన్న శ్రీ వర్షినికి రాష్ట్ర స్థాయిలో సైన్స్ ఎగ్జిబిషన్లో తృతీయ స్థానం కైవసం చేసుకుంది. గతంలో జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతి సాధించి రాష్ట్ర స్థాయిలో ప్రదర్శనలో ఎగ్జిబిషన్ డ్రైవర్స్ ఆంటి స్లీప్ అలారం ఎగ్జిబిట్‌తో రాష్ట్ర స్థాయిలో తృతీయ బహుమతి సాధించింది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పింగిలి శ్రీనివాస్ కన్న శ్రీ వర్షిని, గైడ్ టీచర్ కన్న వెంకటేశ్వర్లును అభినందించారు.



పార్లమెంట్ సీట్లు ఆదివాసీలకే కేటాయించాలి : ఆదివాసీ జేఏసీ

నవతెలంగాణ-గూడూరు

తెలంగాణలోని ఆదిలాబాద్, మహబూబాబాద్ పార్లమెంట్ సీట్లులను ఆదివాసీలకే కేటాయించాలని ఆదివాసీ జేఏసీ చైర్మన్ దాట్ల నాగేశ్వరరావు, కన్వీనర్, తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు ఈసం సుధాకర్లు అన్నారు. గురువారం మండల కేంద్రంలో జేఏసీ సమావేశంలో మాట్లాడుతూ రాబోయే ఎన్నికలలో జరిగే పార్లమెంట్ రిజర్వుడు స్థానాలను ఆదివాసీలకే కేటాంచాలని తమకు రాజకీయ పదవులలో పార్లమెంట్ ఎస్టి రిజర్వుడు సీట్ల కేటాయింపులో అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో సామాజిక న్యాయం జరగాలని హైదరాబాద్ గాంధీ భవన్‌లోఈనెల 12న పార్లమెంటు టికెట్ ఆదివాసీలకు కేటాయింపు అంశంపై చర్చ ఉంటుందని, అనంతరం గాంధీ భవన్‌లో ప్రెస్ మీట్ ఉంటుందని, ఈ చర్చకు ఆదివాసి మేధావులు, ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొనాలని విజయవంతం చేయాలని కోరారు.



ఈ సమావేశంలో తుడుం దెబ్బ వ్యవస్థాపక సభ్యులు కల్తీ వీరస్వామి, తుడుం దెబ్బ రాష్ట్ర కార్యదర్శి పడిగ నాగేశ్వరరావు దొర, జిల్లా అధ్యక్షులు బొల్లి సారయ్య ,కొట్టేం ముఖర్జీ, ఉపాధ్యక్షులు పడగా మంగయ్య దొర, మండలాధ్యక్షులు లింగాల కిరణ్ కుమార్‌లు పాల్గొంటారని తెలిపారు.

డైరీ ఆవిష్కరణ



నవతెలంగాణ-మహబూబాబాద్

మహనీయుల మార్గం అనుసరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని మహబూబాబాద్ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ అంబరీష అన్నారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలో కేవీపీఎస్ డైరీ ఆయన ఆవిష్కరించారు. సమాజం మార్పు కోసం మహనీయులు ఎంతో కృషి చేశారని, వారి ఆయన మార్గంలో నడవాలంటే సమాజంలోని అన్ని వివక్షతలకు వ్యతిరేకంగా పోరాటం చేయాలన్నారు. ఈ డైరీని ముద్రించడం ఎంతో అభినందించదగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుడ్డేల రామ్మూర్తి, గిరిజన సామాజిక చైతన్య వేదిక వ్యవస్థాపకుడు కిషన్ నాయక్, ఎమ్మార్పీఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి గుగ్గిళ్ళ పీరయ్య, ప్రజాసంఘాల నాయకులు బెజ్జం ఐలయ్య, రాపాక రాములు, జిల్లా నాయకులు చీపిరి యాకయ్య, జిన్న లచ్చయ్య, మందుల మహేందర్, మందుల యాకుబ్, కురంది సురేష్, గద్దపాటి సంతోష్, ఎస్కె ఖాదర్ బాబా, చేపూరి గణేష్, శేషం ప్రశాంత్, నాగేల్లి సురేష్, పూల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

మోసం చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి : బిచ్య



నవతెలంగాణ-మరిపెడ

ఆధార్‌కార్డు లింకు చేపిస్తానని దివ్యాంగుడి నైనా తన వద్ద ఓ వ్యక్తి 15 వేల రూపాయలు తీసుకొని మోసం చేశాడని మండలంలోని స్టేజి తండా జిపి పరిధిలోని కుడియాతండాకు చెందిన దివ్యాంగుడు జాటోత్ బిచ్య ఆరోపించాడు. గురువారం బాధితుడు బిచ్య మాట్లాడుతూ తనకు నెలకు వచ్చే పింఛన్ డబ్బులకు మా నాన్న లచ్చు ఆధార్ కార్డ్ లింక్ అయిఉంది. దీంతో మా నాన్న వేలిముద్రలతోనే నాకు పింఛన్ డబ్బులు వస్తున్నాయి. దీనిని నా ఆధార్‌కార్డు లింక్ చేసి డబ్బులు వచ్చే విధంగా చేస్తానని ఇటీవల మరో వ్యక్తి ద్వారా పరిచయం అయిన పెద్దగూడూరు మండలం గోవిందాపురం గ్రామానికి చెందిన దారావత్ స్వామి నాకు చెప్పాడు. అందుకు రూ. 15 వేలు ఖర్చు అవుతుందని చెప్పి నా వద్ద నుంచి రెండు దఫాలుగా మొత్తం డబ్బులు తీసుకున్నాడు. రెండు నెలలైనా ఆధార్‌కార్డు లింక్ చేయించకపోగా ముఖం చాటేస్తున్నాడని, కనీసం నాఫోన్ కూడా లిఫ్ట్ చేయడం లేదని బాధితుడు వాపోయాడు. దారావత్ స్వామి పై కఠినచర్యలు తీసుకుని నాకు న్యాయం చేయాలని బాధితుడు బిచ్య ప్రభుత్వాన్ని కోరారు.

అంగన్వాడీలు గ్రామీణ భారత్ బంద్‌లో పాల్గొనాలి

- జిల్లా అధ్యక్షురాలు బెస్త సంపూర్ణ



నవతెలంగాణ-మరిపెడ

ఫిబ్రవరి 16న జరిగే సార్వత్రిక సమ్మె సందర్భంగా గ్రామీణ భారత్ బంద్ పాటించాలని తెలంగాణ అంగన్వాడి టీచర్స్అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా అధ్యక్షురాలు బెస్త సంపూర్ణ పిలుపు నిచ్చారు. గురువారం మరిపెడ పట్టణ కేంద్రంలోని సిడిపిఓ శిరీషకు సార్వత్రిక సమ్మె భారత్ బంద్‌లో అంగన్వాడి టీచర్లు అండ్ హెల్పర్లు పాల్గొంటారని సమ్మె నోటీసులు అందజేశారు. అనంతరం మాట్లాడుతూ దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మె గ్రామీణ బంద్ పాటించాలని జాతీయ సంఘాలు నిర్ణయించినట్లు తెలిపారు. ఈ సమ్మెకు జాయింట్ ప్లాట్ ఫామ్ ఆఫ్ ట్రేడ్ యూనియన్ సిఐటియు, ఐఎన్‌టియుసి, ఏఐటీయుసీ, టిఎన్టియుసి, హెచ్ఎంఎస్, ఐఎఫ్‌టియు, బిఆర్‌టియు, సమ్మెతో పాటు బంద్ పాటించాలని ఈ సంఘాలు నిర్ణయించినట్లు ఆమెపేర్కొన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న అంగన్వాడి ఉద్యోగులు సమ్మెలో పాల్గొంటారని ముందస్తుగానే అధికారులకు సమాచారాన్ని అందిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ సమ్మెలో ప్రధానంగా ఐసిడిఎస్ బడ్జెట్ పెంచాలని, కనీస వేతనం 26 వేల రూపాయలు చెల్లించాలని, ప్రతి అంగన్వాడి ఉద్యోగిని పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ మండలాధ్యక్షురాలు కుమ్మరి కుంట్ల జ్యోతి, ప్రచార కార్యదర్శి మంగమ్మ, మండల కోశాధికారిలీలా బాయ్, గుమ్మడి కళమ్మ, సెక్టార్ నాయకురాలు ఉమారాణి, స్వర్ణ, రాములమ్మ కవిత, లక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

విక్రయించినా, అక్రమించినా కఠిన చర్యలు : కలెక్టర్

నవతెలంగాణ-మహబూబాబాద్

ప్రభుత్వం వివిధ అభివృద్ధి పథకాల క్రింద అర్హులైన వారిని గుర్తించి అందజేసిన ప్రభుత్వ స్థలాలను ఆక్రమించినా, విక్రయించినా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ తెలిపారు. గురువారం సమీకృత జిల్లా అధికారుల భవన సముదాయం కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్టు డైరెక్టర్ ప్రతీక్ జైన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పోతో కలిసి గిరిజనులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై కలెక్టర్ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గార్ల, బయ్యారం మండలాలలో గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలపై సంబంధిత అధికారులు తక్షణం స్పందిస్తూ పరిష్కరించాలన్నారు. వివిధ పథకాల కింద అర్హులైన లబ్దిదారులకు ప్రభుత్వం అందించిన భూమిని విక్రయించినా, ఆక్రమించినా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అదేవిధంగా కోర్టు ద్వారా పరిష్కారం అయిన గిరిజన రైతుల భూముల వివరాలను రెవెన్యూ రికార్డులో నమోదు చేయాలన్నారు. తద్వారా రైతు బంధు, రైతు బీమా పథకాలు పొందేందుకు అర్హత ఉంటుందన్నారు. ఈ సమావేశంలో ట్రైబల్ వెల్ఫేర్ ఉపసంచాలకులు ఎర్రయ్య, మహబూబాబాద్ ఆర్డిఓ అలివేలు, గార్ల, బయ్యారం తాసిల్దార్లు స్వాతి బిందు, ఇమ్మానియేల్, ఎంపీడీవోలు రవీందర్, సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మరుగుదొడ్లు నిర్మించాలని ధర్నా, నిరసన



నవతెలంగాణ-మహబూబాబాద్

ముడుపుగల్ గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో మరుగుదొడ్లు నిర్మించాలని గురువారం విద్యార్థులు ధర్నా చేశారు. ఈ సందర్భంగా గ్రామ సచివాలయం 9వ వార్డు మెంబర్ సిపిఐ మండల కార్యదర్శి తండా సందీప్ హజారై మాట్లాడుతూ గత ప్రభుత్వం మన ఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా ముడుపుగల్ ప్రభుత్వ పాఠశాలకు మరుగుదొడ్ల నిర్మాణం, స్కూల్ కాంపౌండ్, కిచెన్ షెడ్ నిర్మాణానికై 25 లక్షల రూపాయలను మంజూరు చేశారు. నేటికి మరుగుదొడ్ల నిర్మాణం కాకపోవడంతో అక్కడి విద్యార్థులు, ఉపాధ్యాయులు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. నాలుగు సంవత్సరాలు గడిచినప్పటికీ నిర్మాణం కాకపోవడంతో నిరసన తెలిపారు. స్పందించిన డీఈఓ, ఎంఎన్ఓ, ఎంఈఓ స్పందించి వారికి తక్షణమే పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు.

అర్పణపల్లి మన్నెకుంట చెరువు శికం కబ్జా

- గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేసిన యువకుడు - పరిశీలించిన అధికారులు



నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కేసముద్రం మండలంలోని అర్పనపల్లి గ్రామ శివారులో ఉన్నా సద్గురు స్టోన్ క్రషర్ మిల్లు యాజమాన్యం పక్కనే ఉన్న మన్నెకుంట చెరువును కబ్జా చేసారని అర్పణపల్లి గ్రామానికి చెందిన యువకుడు గంధం భరత్ కలెక్టర్‌కి గ్రీవెన్స్‌లో ఆధారాలతో ఫిర్యాదు చేయగా కలెక్టర్ ఆదేశాల మేరకు వెంటనే చెరువులను కబ్జాకు గురి కాకుండా చూడాలని అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగింది. వెంటనే స్పందించిన కేసముద్రం తహసీల్దార్ అర్పణపల్లి గ్రామ శివారులో ఉన్న సద్గురు స్టోన్‌క్రషర్ మిల్లును, మన్నెకుంట చెరువును సర్వేయార్, శ్రవణ్ ఇరిగేశన్ ఏఈ సాయితేజతో పరిశీలించారు. వెంటనే ఎఫ్‌టీఎల్ పరిధిలో, బఫర్ జోన్ పరిధిలో ట్రాన్స్ఫారం, బోర్డు,రాళ్లు, కంకర మెటీరియల్‌ను తొలిగించాలని మిల్లుయాజమాన్యంకు నోటీసులు జారీ చేస్తామని తహసీల్దార్ దామోదర్ తెలిపారు.


ఎస్ఆర్ఎస్పీ నీటిని విడుదల చేయాలి

- సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డికి వినతి



నవతెలంగాణ-కేసముద్రం రూరల్

ఎస్ఆర్ఎస్పి ప్రాజెక్ట్ నుండి కాకతీయ కెనాల్ యొక్క ఉప కాల్వ ఐన డిబిఎం-40 గుండెగ గ్రామం నుండి రాజనపల్లి,అర్పనపల్లి గ్రామాల మీదుగా లక్ష్మీపురం గ్రామ చెరువు వరకు ఉంటుంది. ప్రస్తుతం ఈ కెనాల్‌లో నీరు రాకపోవడం వలన అర్పనపల్లి, కాట్రపల్లి, తీగలవేణి, నాయకపల్లి, లక్ష్మీపురం తదితర గ్రామల చెరువులు నిండక రైతన్నలు ఇబ్బందులు పడే అవకాశం ఉన్నందున వెంటనే ఆయా చెరువులలోకి నీరు చేరే విధంగా సంబంధిత అధికాలతో మాట్లాడి ఆయా చెరువులలోకి నీరు నింపేవిధంగా కృషి చేయాలని సీఎం సలహాదరుడు వేం నరేందర్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థి నాయకుడు కామగోని శ్రావణ్ మాట్లాడుతూ ఇప్పటికే రైతులు వరినాట్లు వేస్తున్నారు. రానున్న వేసవికాలంలో రైతన్నల పంటలు ఎండిపోకుండ సకాలంలో నీటిని విడుదల చేసి అన్నదాతలు నష్టపోకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో శేఖర్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



రాష్ట్ర స్థాయి కరాటేలో మంకు శ్రీజకు గోల్డ్ మెడల్

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

మండలంలోని శ్రీ వివేకవర్ధిని హైస్కూల్ విద్యార్థినికి రాష్ట్ర స్థాయి కరాటే పోటీల్లో బంగారు పతకం సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ తెలిపారు. హనుమకొండ జిల్లా కాజీపేటలో లీ మార్షల్ ఆర్ట్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి కుంగ్ ఫు-కరాటే పోటీలో పాఠశాలకు చెందిన మంకు శ్రీజ పాల్గొని గోల్డ్ మెడల్ (స్వర్ణ పథకం) సాధించిందని తెలిపారు. ఈ సందర్భంగా మంకు శ్రీజను పాఠశాల ప్రిన్సిపాల్ చిర్ర నరేష్, గడ్డమీది నవీన్ కుమార్, పిఈటి లక్ష్మణ్, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

16న జెడ్పీ స్థాయి సంఘ సమావేశం

మహబూబాబాద్ : మహబూబాబాద్ జిల్లా ప్రజాపరిషత్ స్థాయి సంఘ సమావేశం ఈనెల 16న శుక్రవారం నిర్వహించనున్నట్లు జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి రమాదేవి నేడు ఒక ప్రకటనలో తెలిపారు. మహబూబాబాద్ జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహిస్తున్న సమావేశాలకు గౌరవ సభ్యులు, అధికారులు సకాలంలో హాజరు కావాలని కోరారు.

బీజేపీ నిరంకుశ విధానం నశించాలి : శ్రీనివాస్



నవతెలంగాణ-గార్ల

కేరళలోని వామపక్ష ప్రభుత్వంపై కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న నిరంకుశ విధానం నశించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్ అన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా కేరళ రాష్ట్ర ప్రభుత్వంపై మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న నిరంకుశ విధానాన్ని నిరసిస్తూ హైదరాబాదులో జరిగిన సంఘీభావ ధర్నాకు మద్దతుగా గురువారం స్థానిక నెహ్రూ సెంటర్‌లో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ కేరళ ప్రభుత్వం పై గత కొంతకాలంగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కక్ష పూరిత, అణిచివేత ధోరణి అవలంభిస్తుందని ఆవేదన వెలిబుచ్చారు. విపక్ష రాష్ట్ర ప్రభుత్వాల పట్ల కేంద్ర ప్రభుత్వం విద్వేషాపూరిత వైఖరిని అనుసరించడం సరికాదని హితవు పలికారు. రాష్ట్ర ప్రభుత్వాలకు అండగా ఉండాల్సిన కేంద్ర ప్రభుత్వం నిర్బంధ, నిరంకుశ వైఖరి అవలంభించడం బిజెపి ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిదర్శనం అన్నారు. వామపక్ష ప్రభుత్వం పై కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న ధోరణి మాను కోవాలని లేని పక్షంలో పార్లమెంట్ ఎన్నికలలో దేశ ప్రజలు తగిన గుణపాఠం చెప్పుతారని హెచ్చరించారు. ఈ అందోళనలో మండల నాయకులు ఇమ్మడి గోవింద్, భాగం లోకేశ్వరావు, బొబ్బా ఉపేందర్ రెడ్డి, ఎస్కె. మౌలానా, జి.వీరభద్రం, ఎస్.నాగరాజు, మల్లయ్య పాల్గొన్నారు.

వైద్య సిబ్బందిని యథావిధిగా కొనసాగించాలి

- 50 పడకల ఆసుపత్రిగా అప్ గ్రేడ్ చేయాలి
- సీపీఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్



నవతెలంగాణ-గార్ల

స్థానిక సిహెచ్‌సి హాస్పిటల్‌లో విధులు నిర్వహిస్తున్న వైద్యులు, వైద్య సిబ్బందిని ప్రభుత్వం జిల్లా ఆస్పత్రికి అటాచ్‌మెంట్ చేయడం ఉపసంహరించుకోవాలని సీపీఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్ కోరారు. స్థానిక సిహెచ్‌సీ హాస్పిటల్‌కు వర్క్ అర్డర్‌పై వచ్చి గత కొన్ని సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న వైద్యులు, వైద్య సిబ్బందిని ప్రభుత్వం వెనుకకు పిలిచి జిల్లా హాస్పిటల్‌కు ఎటాచ్‌మెంట్ చేయడాన్ని నిరసిస్తూ హాస్పిటల్ ఎదుట సిపిఎం, ప్రజా సంఘాల అధ్వర్యంలో గురువారం అందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ మండల కేంద్రంలో 5కోట్ల రూపాయల వ్యయంతో 30 పడకల ఆసుపత్రిని అన్ని వసతులతో నిర్మాణం చేశారని, గత కొన్ని సంవత్సరాల నుండి అన్ని విభాగాల వైద్యులు, సిబ్బందిని నియమించి మండల ప్రజలకు నిరంతరం వైద్యసేవలు అందించారని చెప్పారు. ఇప్పటి వరకు అన్ని రకాల వైద్యులతో రోగులకు సేవలు అందిస్తూ ప్రజలకు ప్రభుత్వ వైద్యం పట్ల నమ్మకం కలిగిన నేపథ్యంలో మరలా వైద్యులు, సిబ్బందిని వెనక్కి పిలవడంతో ఉన్న కొద్ది మంది వైపు సిబ్బంది ద్వారా పేదలకు ప్రభుత్వ వైద్యం అందని పరిస్థితి నెలకొందని ఆవేదన వెలిబుచ్చారు. వైద్య విధాన పరిషత్‌గా అప్ గ్రేడ్ అయి అన్ని మౌలిక సదుపాయాలు, వైద్య పరికరాలతో కార్పొరేట్ స్థాయి వైద్య సేవలకు సౌకర్యంగా ఉన్న హాస్పిటల్‌ను 50 పడకల ఆసుపత్రిగా అప్ గ్రేడ్ చేయాలని,పోస్టు మార్టమ్ గదిని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. మండలంలో సుమారుగా 50 వేలకు పైగా ఉన్న జనాభా ను దృష్టిలో ఉంచుకుని ఆస్పత్రిలో గైనకాలజీ, పిడియాట్రిక్, ఆర్థో, స్కిన్, చెస్ట్, ఈఎన్‌టి, కిడ్నీ, గుండె తదితర చికిత్సలకు ప్రత్యేక వైద్యులను, సరిపడ సిబ్బందిని నియమించాలని డిమాండ్ చేశారు. ఈ అందోళనలో సిపిఎం నాయకులు ఇమ్మడి గోవింద్, భాగం లోకేశ్వరావు, బి.ఉపేందర్ రెడ్డి, ఎస్.నాగేంద్ర పవన్ కుమార్, జీ.వీరభద్రం, మల్లయ్య, రమేష్, వెంకటేశ్వర్లు, రోగులు తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు టీప్రైడ్ రుణాల రాయితీ మంజూరు

- కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



నవతెలంగాణ-మహబూబాబాద్

జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ లబ్దిదారులకు పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో టీప్రైడ్ రుణాల రాయితీని కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మంజూరు చేశారు. గురువారం సమీకృత జిల్లా అధికారుల భవన సముదాయం కలెక్టర్ కాన్ఫరెన్స్‌హాల్లో జిల్లా పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో టీప్రైడ్ ద్వారా ఎస్టీలకు 15 యూనిట్లు, ఎస్సీలకు 2 యూనిట్లకు మొత్తంగా 17 యూనిట్లకు రాయితీని మంజూరు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ కుటుంబాల్లో ఆర్థిక అభివృద్ధి పెంచేందుకు యూనిట్లు దోహదపడతాయని లబ్దిదారులు తప్పనిసరిగా వినియోగించుకొని అభివృద్ధి చెందాలన్నారు. ఎస్టీ క్యాటగిరీలో 15 యూనిట్లకు గాను 43 లక్షల 39వేల 698 రూపాయలు కాగా ఎస్సీ కేటగిరిలో రెండు యూనిట్లుకు 5,34,718 రూపాయలు మొత్తంగా 48 లక్షల 74 వేల 416 రాయితీని అందించినట్లు కలెక్టర్ తెలియజేశారు. ఈ సమావేశంలో పరిశ్రమల శాఖ అధికారి సత్యనారాయణ, గిరిజన సంక్షేమ ఉపసంచాలకులు ఎర్రయ్య, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ బాలరాజు, ఎలక్ట్రిసిటీ ఎస్ఈ నరేష్, లీడ్ బ్యాంకు మేనేజర్ సత్యనారాయణ మూర్తి, ఆర్టిఏ వెంకన్న, సబ్ రిజిస్టర్ తస్లిమా, వరంగల్ పరిశ్రమల శాఖ యుడిసి రమణ తదితరులు పాల్గొన్నారు.



మహాసభలను జయప్రదం చేయండి

నవతెలంగాణ-మహబూబాబాద్

ఖమ్మంలో ఈనెల 11, 12న జరిగే టీపిటిఎఫ్ ద్వితీయ విద్యా, వైజ్ఞానిక మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ మహబూబాబాద్ మండల శాఖ ఆధ్వర్యంలో గురువారం జిల్లా కేంద్రంలోని పలు పాఠశాలల్లో ప్రచారం నిర్వహించారు. అందులో భాగంగా మహాసభల పోస్టర్లు, కరపత్రాలను ఆవిష్కరించి, విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బలాస్టి రమేష్ మాట్లాడుతూ విద్యారంగా సామాజిక సమకాలిన అంశాలపై అవగాహన కొరకు, ఉపాధ్యాయులు చైతన్యం నింపడానికి నిర్వహిస్తున్న ఈ మహాసభల్లో ప్రొఫెసర్ బుర్ర రమేష్, ఎస్సీఈఆర్టీ భోపాల్, ఏ.నరసింహారెడ్డి, ఏపీటీఎఫ్ పూర్వ అధ్యక్షులు, ప్రొఫెసర్ కాసిం ఉస్మానియా యూనివర్సిటీ, చందన చక్రవర్తి హేతువాద రచయిత్రి, ఇప్టా ప్రసాద్ వంటి ప్రముఖ వక్తలు పాల్గొని వివిధ అంశాలపై ప్రసంగిస్తారని తెలిపారు. ఈ మహాసభల్లో జిల్లా నుండి ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షులు రాచకొండ ఉపేందర్, ప్రధాన కార్యదర్శి సజ్జనము విద్యాసాగర్, మండల ఉపాధ్యక్షులు కోడూరి శ్రీనివాస్, సీనియర్ కార్యకర్తలు గిరిజ, వసంత, శ్వేత, కే.శ్రీనివాస్, కే.వెంకటేశ్వర్లు, అన్నపూర్ణ, పి.శ్రీనివాస్, బిజే రాణి, వరలక్ష్మి, సత్యవతి, శైలజ, శ్రీలత,ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఇంటింటి సర్వే నిర్వహించాలి : ఆర్డీవో

నవతెలంగాణ-మరిపెడ

ప్రజాపరిపాలన దరఖాస్తుల వెరిఫికేషన్ పకడ్బందీగా నిర్వహించాలని తొర్రూర్ ఆర్డీవో నరసింహారావు అన్నారు. గురువారం పట్టణ కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో అంగన్వాడీ, వైద్యసిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆర్డీవో నరసింహారావు మాట్లాడుతూ సంక్షేమ పథకాలు అందాలంటే ప్రతి ఒక్కరికి ఆధార్ కార్డు లింక్ చేసుకొని ఉండాలన్నారు. అంగన్వాడీ ఉద్యోగులు మీ ఇంటి ముందరికి వచ్చినప్పుడు ప్రతి ఒక్కరు వారికి సహకరించాలని సూచించారు. అంతేగాక పట్టణంలో హెల్త్ సిబ్బంది జాతీయ నులి పురుగుల నిర్మూలన కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ కమిషనర్ అధ్యక్షత వహించగా, తహసిల్దార్ డీ.సైదుల్, మెడికల్ ఆఫీసర్ మానస, హెల్త్ సూపర్వైజర్ సుదర్శన్, కృష్ణ, మున్సిపాలిటీ మేనేజర్ మురళీకృష్ణ, అంగన్వాడీలు, ఏఎన్ఎంలు, సిబ్బంది పాల్గొన్నారు.



నాణ్యమైన విత్తనాలను అందించాలి



నవతెలంగాణ-నెల్లికుదురు

నాణ్యమైన విత్తనాలను పురుగుమందులనుకల్తీ లేని సీడ్స్‌ను రైతులకు అందించాలని తాసిల్దార్ కోడి చింతల రాజు, మండల వ్యవసాయ అధికారి నెలకుర్తి రవీందర్ రెడ్డి, వైస్ ఎంపీపీ జిల్లా వెంకటేష్, ప్రముఖ వ్యాపారవేత్త వేముల బాబ్జి అన్నారు. మండల కేంద్రంలోని శివ సాయి ఆగ్రో ఏజెన్సీ షాపును గురువారం ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల రైతులు ఈ షాపును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం తాసిల్దార్ కోడి చింతల రాజుకు మండల వ్యవసాయ అధికారి నెలకుర్తి రవీందర్ రెడ్డికి శాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో తొర్రూర్ వ్యవసాయ మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ జిలుకర యాలాద్రి, నాయకులు కోలాభిక్షం శ్రీపాల్ రెడ్డి, బజ్జు పేరుమాండ్ల సరస్వతి, సత్యనారాయణ, ఉపేందర్, చెన్నైబోయిన శ్రీనివాస్, ప్రొఫ్రైటర్ పెరమండ్ల శంకర్ మంజుల తదితరులు పాల్గొన్నారు.

గ్యాస్ కనెక్షన్ వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలి



నవతెలంగాణ-పెద్దవంగర

అభయహస్తం దరఖాస్తుల్లో వచ్చిన గ్యాస్ కనెక్షన్ వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలని జిల్లా సహకార అధికారి సయ్యద్ ఖుర్షీద్ అన్నారు. గురువారం మండల పరిధిలోని పలు గ్రామాల్లో కొనసాగుతున్న సర్వేను ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ.500కే గ్యాస్ సిలిండర్ పథకాన్ని అమలు చేయడంపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించిందని, మొబైల్ యాప్‌లో ఉన్న వివరాలతో ఫిజికల్‌గా ప్రజలు చూపించే పత్రాల్లో ఉండే గ్యాస్ ఏజెన్సీ కోడ్, లబ్దిదారుని పేరు ట్యాలీ అవుతున్నాయో లేదో చూసుకుని, అధికారులు నిర్ధారించాలన్నారు. కాగా మండలంలో మొత్తం 9523 ప్రజాపాలన దరఖాస్తులు రాగా వాటిలో గ్యాస్ కనెక్షన్ వివరాలు సరిగా లేని వాటిని 3180 అప్లికేషన్లు గుర్తించామని, ఈ రోజు వరకు 579 అప్లికేషన్లకు సంబంధించి సరైన గ్యాస్ కనెక్షన్ నెంబర్ సేకరించి అప్డేట్ చేశామని ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడీ టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.



మాజీ సర్పంచులకు ఘన సన్మానం

నవతెలంగాణ-నెల్లికుదురు

ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో మాజీ సర్పంచులను గురువారం ఆయా గ్రామాల ఎంపీటీసీలుతో కలిసి ఘనంగా సత్కరించి మెమొంటో అందించినట్లు ఎంపీపీ ఎర్రబెల్లి మాధవి నవీన్ రావు, ఎంపీడీవో శేషాద్రి తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీపీ ఎర్రబెల్లి మాధవి నవీన్ రావు మాట్లాడుతూ గ్రావల్లో అభివృద్ధే లక్ష్యంగా సర్పంచులు పాటు పడ్డారన్నారు. మండలాన్ని అభివృద్ధి పరచడంలో మీరు ముందుండినందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శేషాద్రికి ఉత్తమ ఎంపీడీవో అవార్డు కూడా రావడంసంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు పెరుమాండ్ల గుట్టయ్య, వేన్నాకుల వాణి, ఆదురి సుభాషిని, కలదర్ రాజ్, బత్తిని అనిల్ గౌడ్, మండల కో ఆప్షన్ సభ్యుడు ఎండి రహిమాన్, బీరవెల్లి యాదగిరి రెడ్డి, పరుపాటి రుక్మిణి వెంకటరెడ్డి, దోనికన జ్యోతి, కాలేరు శ్రీ వేణి, చిరా లక్ష్మి, కైలాగాయపు జైపాల్‌రెడ్డి, మాంగ్య నాయక్, రాజు, పరమేష్, నరేష్, పంచాయితీ మండల అధికారి పార్థసారథి పాల్గొన్నారు.



భారత్ బంద్ గోడ పత్రికలు ఆవిష్కరణ

నవతెలంగాణ-బయ్యారం

గ్రామీణ భారత్ బంద్ సార్వత్రిక సమ్మెకు సంబంధించిన గోడ పత్రికలను గురువారం సంయుక్త కిసాన్ మోర్చా సంఘాల ఐక్య కార్యచరణ కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా మండల కేంద్రంలో వేజెళ్ళ సైదులు రావు భవనంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు సారిక శ్రీను అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించి ఆవిష్కరించారు. ఈ సమావేశంలో అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర కోశాధికారి నందగిరి వెంకటేశ్వర్లు, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు మండ రాజన్నలు మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు, కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలకు, హిందుత్వ ఫాసిజానికి వ్యతిరేకంగా నిరసనగా మండల జిల్లా కేంద్రాలలో జరుగు నిరసన ర్యాలీలను జయప్రదం చేయాలని అఖిలపక్ష రైతాంగానికి, అన్ని వర్గాల ప్రజలకు పిలుపు నిచ్చారు. ఇప్పటికైనా మోడీ సర్కార్ రైతాంగానికి ఇచ్చిన హామీలను, స్వామినాథన్ కమిటీ సిఫారసుల ప్రకారం రైతులు పెట్టిన పెట్టుబడికి 50 శాతం కలిపి మద్దతు ధర గ్యారంటీ చట్టం చేయాలని, పేద, మధ్య తరగతి రైతులందరికీ కేంద్ర ప్రభుత్వం ఒకేసారి రుణం మాఫీ చేసి 60 యేళ్ల పైబడిన అందరికీ పెన్షన్ ఇవ్వాలని కోరారు. డిమాండ్ల సాధన కోసం అన్ని వర్గాల ప్రజలు సమరశీల పోరాటాలు నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు.గ్రామీణ భారత్ బంద్‌ను సార్వత్రిక సమ్మెలో అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఏఐకేఎంఎస్ మండలాధ్యక్షులు రామగిరి బిక్షం, ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు ఉమ్మగాని సత్యం, రైతు సంఘం నాయకులు నామ బాబు రావు, రామచంద్ర మురళి, మెరుగుమల్ల శంకర్, మోహన్ పాల్గొన్నారు.

సమ్మెకు సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ మద్దతు

నవతెలంగాణ-మహబూబాబాద్

బిజెపి ప్రభుత్వ కార్పొరేట్, మతతత్వ విధానాలను ధిక్కరిస్తూ ప్రతిఘటనకు పూనుకోవాలని, కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలపై చార్జ్ షీట్ ప్రకటిస్తూ జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా చేయాలని, 16న దేశవ్యాప్త కార్మికుల సమ్మె, గ్రామీణ భారత్ బంద్‌ను విజయవంతం చేయాలని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి బండారి ఐలయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మోడీ అనుసరిస్తున్న మతతత్వ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు ఉద్యమించాలని దానిలో భాగంగా ఫిబ్రవరి 16న జరిగే దేశవ్యాప్త కార్మికుల సమ్మె గ్రామీణ భారత్ బంద్‌లో ప్రజలు, కార్మికులు విస్తృతంగా పాల్గొని, సమ్మెను గ్రామీణ భారత్ బంద్‌ను విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు.



పరిసరాల పరిశుభ్రంగా ఉంచుకోవాలి

- గ్రామ స్పెషల్ ఆఫీసర్ తుమ్మ వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

పరిసరాల పరిశుభ్రత మన అందరి బాధ్యత అని మన చుట్టూ ఉన్న పరిసరాలన్నింటిని పరిశుభ్రంగా ఉంచుకోవాలని అమ్మాపురం గ్రామ స్పెషల్ ఆఫీసర్ తుమ్మ వెంకటేశ్వర్లు అన్నారు. ప్రజాపాలన రెండవ రోజు కార్యక్రమంలో భాగంగా గురువారం అమ్మాపురం పాఠశాలలో ఏర్పాటుచేసిన శ్రమదాన కార్యక్రమంలో ప్రత్యేక అధికారి మాట్లాడుతూ పాఠశాలతో పాటు గ్రామంలోని ప్రతి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అందుకు గ్రామ అధికారులు, యువకులు, మహిళలు ముందు వరసలో నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జక్కు శ్రావణి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ.మురళీకృష్ణ, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ గూడెల్లి యాకయ్య,అంగన్వాడీ టీచర్లు కవిత, సరోజన ,అలివేలు, పద్మ ఆశా వర్కర్ ఉపేంద్ర, మహిళలు శోభ,సైదమ్మ, విజయ ధనమ్మ, ఎల్లమ్మ వివోఏలు మమత, మాధవి, రాధిక, జీపీ సిబ్బంది యాకయ్య, సుమలత, సుభద్ర, అశోక్, ఉప్పలయ్య, వెంకటయ్య, సురేష్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు

నాటు సారా కేంద్రాలపై దాడి - కేసు నమోదు

నవతెలంగాణ-గార్ల

నాటు సారా తయారీ కేంద్రంపై దాడులు నిర్వహించి వ్యక్తి పై కేసు నమోదు చేసిన సంఘటన మండలంలో గురువారం జరిగింది. ఎస్సై జీనత్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని మర్రి గూడెం పంచాయతీ గ్యామతండ ఏరియాలో పోలీసులు పెట్రో లింగ్ నిర్వహిస్తుండగా ఇదే గ్రామానికి చెందిన మాళోత్ శ్రీను అనే వ్యక్తి ఇంట్లో నాటు సారా తయారీ చేస్తుండగా దాడులు నిర్వహించినట్లు తెలిపారు. ఈ దాడులలో 8 లీటర్ల నాటు సారా, 10 కేజీల బెల్లాన్ని స్వాధీనం చేసుకొని, 100 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేసి నిందితుడు శ్రీను పై కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు. ఈ దాడుల్లో హెడ్ కానిస్టేబుల్ జయరాజ్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

అంతర్ రాష్ట్ర దొంగల అరెస్ట్

- 12 తులాల బంగారం, 53 తులాల వెండి, పల్సర్ బైకు స్వాధీనం

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్‌లో ఇద్దరు అంతర్ రాష్ట్ర దొంగలను అరెస్ట్ చేసి వారి వద్ద ఏడు కేసులలో 12 తులాల బంగారం, 53 తులాల వెండి, ఒకపల్సర్ బైకు స్వాధీనం చేసుకున్నట్లు ఏఎస్పీ జోగుల చెన్నయ్య తెలిపారు. టౌన్‌పోలీస్ స్టేషన్లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. మహబూబాబాద్ రూరల్ సీఐ, టౌన్ పోలీస్ స్టేషన్ ఇంచార్జి బీ.రమేష్, మహబూబాబాద్ టౌన్ ఎస్ఐ టీ. రామారావు వారి సిబ్బందితో మహబూబాబాద్ పట్టణంలోని వివేకానంద సెంటర్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా పల్సర్ బైక్ పై ఇద్దరు వ్యక్తులు అనుమానస్పదంగా కనిపించడంతో విచారించగా వీరు ఇరువురు, కన్నా రేణుకతో కలిసి గత కొద్ది రోజుల నుండి కొత్తగూడెం, మహబూబాబాద్ చుట్టుపక్కల ప్రాంతాలలో పలు దొంగతనాలు చేసి వాటిని వరంగల్‌లో అమ్ముకు రావడానికి దొంగతనం చేసిన పల్సర్ బండిపై పోతున్నామని ఒప్పుకోగా వారి వద్ద నుండి 5 కేసుల ప్రాపర్టీని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అరెస్ట్ చేసిన వారిలో నిందితులు పొన్నాల శివ, ఎడ్ల సుమన్, కన్నా రేణుక, దాసరి జంపయ్య పరారీలో ఉన్నట్లు ఏఎస్పీ తెలిపారు. స్వాధీన సొత్తు విలువ ఐదు లక్షల అరవైలు ఉంటుందని తెలిపారు. ఈ కేసులలో నిందితులను చాకచక్యంగా పట్టుకున్న సిబ్బందిని అభినందించి రివార్డులు అందజేశారు.



16న జరిగే దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘాల జేఏసీ

నవతెలంగాణ-కోల్‌బెల్ట్

కేంద్ర ప్రభుత్వ అనుసరిస్తున్న కార్మిక, కర్షక విధానాలను నిరసిస్తూ ఈనెల 16న సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని జేఏసీ నాయకులు కామ్రేడ్ బి.మధు, సింగరేణి కాంటాక్ట్ కార్మికుల సంఘం (సీఐటీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కామ్రేడ్ సతీష్ ఏఐటీయూసీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి పిలుపునిచ్చారు. గురువారం జిల్లా కేంద్రంలోని శ్రామిక భవన్లో సిఐటియు నాయకులు కంపేటి రాజయ్య, ఏఐటీయూసీ నాయకులు కుడుదుల వెంకటేష్ అధ్యక్షతన జరిగిన సమ్మె సన్నాహక సదస్సులోమధు, సతీష్‌లు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మికుల పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దు చేసి, నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చి కార్మికుల హక్కులను కాలరాయాలని చూస్తున్నారన్నారు. సింగరేణిలో పనిచేసే కాంటాక్ట్ కార్మికులకు హై పవర్ కమిటీ వేతనాలను అమలు చేయకపోగా జాతీయ కనీస వేతనం 178/- రూపాయలు ఇవ్వాలంటూ నిర్ణయం చేయడం కార్మికులను నిలువున ముంచడమే అవుతుందని, పాలకులు అంటే వ్యాపారులు కాదని మాట్లాడిన బిజెపి మోడీ ప్రభుత్వం ఈరోజు పూర్తిస్థాయిలో వ్యాపార ధోరణి అవలంబించడం సరైన పద్ధతి కాదని, మండిపడ్డారు. కార్మిక హక్కుల భక్షణకై మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను వ్యతిరేకిస్తూ ఫిబ్రవరి 16న జరిగే దేశవ్యాప్త సమ్మెలో కాంట్రాక్టు కార్మికులందరూ స్వచ్ఛందంగా పాల్గొని జయప్రదం చేయాలని సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘాల జేఏసీ పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో . ఏఐటియుసి నాయకులు రాజేష్ , సిఐటియు నాయకులు బందు క్రాంతి, దోర్నాల సారయ్య ,మడి కొండ సుధాకర్ , దెబ్బేట లక్ష్మి, సంపత్, సురేష్, నరేష్ , మధునయ్య, దెబ్బేట మొగిలి పాల్గొన్నారు.





విద్యార్థులు మేధోశక్తిని పెంపొందించుకోవాలి

శ్రీనివాస రామనుజాన్ని ఆదర్శంగా తీసుకోవాలి

జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

నవతెలంగాణ-భూపాలపల్లి

10వ తరగతి విద్యార్థిని విద్యార్థులు చదువు తో పాటు మీదోశక్తి పెంపొందించుకొని కల్పన చావ్లా, శ్రీనివాస రామనుజాన్ని ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలను సందర్శించి విద్యార్థులకు గణితం,ఫిజిక్స్, ఇంగ్లీషు పాఠాలు బోధించారు. ఈ సందర్భంగా విద్యార్థుల తో కలెక్టర్ మాట్లాడుతూ ఉన్నత చదువులతో పాటు నాలెడ్జ్ చాల ముఖ్యమని ఇందుకనుగుణంగా విద్యార్థులు మేదోశక్తిని పెంపొందించుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించి జిల్లా కు కన్న తల్లిదండ్రులకు మంచి పేరు తెచ్చే హెూదాలో ఉండాలన్నారు మార్చి నెలలో 10వ తరగతి పరీక్షలు ఉన్నందున విద్యార్థులు ఏ ఏ సబ్జెక్టులో వెనకబడి ఉన్నారో వారికి ప్రత్యేక క్లాసులు నిర్వహించి 10వ తరగతిలో ఉత్తీర్ణత సాధించే విధంగా చొరవ తీసుకోవాలని అన్నారు. ఎన్ని డిగ్రీలు చేసి ఉన్నత చదువులు అభ్యసించిన గణితం,సైన్స్, జనరల్ నాలెడ్జ్ ఇంగ్లీష్ ఈ నాలుగు అంశాలు ప్రతీ సబ్జెక్టులో ఉంటాయి అని ఈ నాలుగు అంశాలలో పట్టుసాధిస్తే ప్రతి విజయం మీ వెంటే ఉంటుందని కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల మేదోశక్తిని పరీక్షించడానికి బోర్డు పై విద్యార్థుల కు పాఠాలు బోధించారు. ఈ కార్యక్రమంలో డిఈఓ రాంకుమార్, సెక్టోరియల్ ఆఫీసర్ కిషన్ రావు,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత విద్యుత్తు పై ఎలక్ట్రిసిటీ అధికారుల సర్వే

నవతెలంగాణ-గణపురం



కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న 6 గ్యారంటీ స్కీం లలో భాగంగా 200 వందల యూనిట్ల ఉచిత గహ దారులను గుర్తించేందుకు గురువారం ఎలక్ట్రిసిటీ సబ్ ఇంజనీర్ రజనీకాంత్ ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి మీటర్ చెక్ చేస్తూ లబ్ధిదారుల ఆధార్ కార్డు రేషన్ కార్డు సెల్ నెంబర్ ప్రజాపాలన దరఖాస్తు నంబర్ లను ఆన్లైన్ చేస్తున్నారు ఈ సందర్భంగా సబ్ ఇంజనీర్ రజనీకాంత్ మాట్లాడుతూ మండల కేంద్రంలో 2200 మీటర్లు ఉన్నాయని స్వయంగా తాను ఏ ఈ వెంకటరమణ ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి లబ్దిదారుల వివరాలు ఆన్లైన్ చేస్తున్నట్లు ఆయన తెలిపారు వినియోగదారులు సహకరించాలని కోరారు ఈ కార్యక్రమంలో ఎలక్ట్రిసిటీ సిబ్బంది మూల శ్రీనివాస్ రఘు తదితరులు పాల్గొన్నారు.

ఏఈడబ్ల్యుఎస్ సొసైటీ కాటారం సబ్ డివిజన్ అధ్యక్షుడుగా బోడ బాపు నియామకం

నవతెలంగాణ-మల్హర్‌రావు



అల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ రిజిస్ట్రేషన్ 542 కాళేశ్వరం జోనల్ ఐదు జిల్లాల యువశక్తి అధ్యక్షుడు చింతల కుమార్ యాదవ్, ఉపాధ్యక్షుడుగా బండి సుధాకర్ సూచన మేరకు ఏఈడబ్ల్యుఎస్ కాటారం సబ్ డివిజన్ అధ్యక్షుడుగా కాటారం మండలం ధన్వాడ గ్రామానికి చెందిన బోడ బాపును ఏకగ్రీవంగా నియామకం చేసినట్లుగా అల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపక,రాష్ట్ర అధ్యక్షులు లింగమల్ల శంకర్ తెలిపారు. ఈ సందర్భంగా గురువారం నియామక పత్రాన్ని అందజేశారు.తమపై నమ్మకంతో ఈ పదవిని అప్పజెప్పిన రాష్ట్ర అధ్యక్షుడు లింగమల్ల శంకర్,కుమార్ యాదవ్,బండి సుధాకర్ లకు బాపు ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాటారం ఏడబ్ల్యుయు మహిళ అధ్యక్షురాలు కొండ రాజమ్మ,పాల్గొన్నారు.

కోటగుళ్ళు గోశాలకు దాన వితరణ

నవతెలంగాణ-గణపురం



కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ గోశాల గోమాతలకు గణపురం మండల కేంద్రానికి చెందిన ఉషా ఎలక్ట్రికల్ నిర్వాహకులు సుంకరి రమేష్ భార్గవి దంపతులు వారి కుమారుడు అశ్విన్ తేజ్ జన్మదిన సందర్భంగా దాన బస్తాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు నరేష్ వారికి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు గోశాలకు దాన బస్తాలను అందజేసిన రమేష్ భార్గవి దంపతులకు కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ప్రత్యేక కతజ్ఞతలు తెలిపింది.

బదిలీలు, ప్రమోషన్లపై స్పష్టతనివ్వాలి

నవతెలంగాణ-మహదేవపూర్



ఉపాధ్యాయుల బదిలీలు, ప్రమోషన్లపై స్పష్టత ఇవ్వాలని పీఆర్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి పసుల శంకర్ అన్నారు. గురువారం జరిగిన సమావేశములో ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఎవరు సామాజిక మాధ్యమాల్లో వచ్చే పుకార్లను నమ్మవద్దని, ఇప్పుడు ఏర్పడ్డది ప్రజా ప్రభుత్వం కాబట్టి ఉద్యోగ,ఉపాధ్యాయుల పట్ల సానుకూల వైఖరి కలిగి అందరికీ ఆమోదయోగ్యమైన నిర్ణయం తీసుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పదవ తరగతి వార్షిక పరీక్షలలో మంచి ఫలితాలు తీసుకొచ్చి,జిల్లాను మొదటి స్థానంలో ఉంచేలా ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు చొరవ తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కార్యక్రమంలో జిల్లా బాధ్యులు ఈ.శరత్, అశోక్ అనిల్, మల్లేశం, కోటేశ్వర్ శ్యామ్, శ్రీపాల్, కుమారస్వామి, సాగర్ తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

త్వరలోనే సొంత గూటికి మాజీ వార్డు మెంబర్ రాజ్ సడవల్

నవతెలంగాణ-మహదేవపూర్

మండలంలోని చంద్రుపల్లి గ్రామానికి మాజీ వార్డు మెంబర్ జాడి రాజ్ సడవల్ బీఆర్‌పార్టీని వీడి త్వరలోనే మంత్రి శ్రీధర్‌బాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరనున్నట్లు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 2019 సర్పంచ్ ఎలక్షన్‌లో కాంగ్రెస్ పార్టీ వార్డ్ మెంబర్‌గా గెలిచి, .ఎస్సీ సెల్ గ్రామ పార్టీ అధ్యక్షులుగా పనిచేశారు. 2022లో డీసీబీ సాంస్కతిక విభాగం వ్యవస్థాపక డివిజన్ అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టారు.

పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థిగా సచిన్ ను ప్రకటించాలి

నవతెలంగాణ -మహాముత్తారం



పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా గోమాస సచిన్‌ను అధిష్టానం ప్రకటించాలని మాదిగ సామాజిక వర్గం మండల యువనాయకులు గంధం రాజు అన్నారు. గురువారం ఆయన మాట్లాడారు..తెలంగాణ మలి దశ ఉద్యమం లో తనవంతు పాత్ర పోషించి ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్ జిల్లా ల పరిధిలో యూనివర్సిటీ విద్యార్థులును, యువత ను ఏకం చేసి రాష్ట్ర సాధనలో తనవంతు పాత్ర పోషించిన యువనాయకులు, విద్య వేత్త, సామాజిక ఉద్యమకారుడు, అంబేద్కరిస్ట్ సచిన్ అన్నారు. ప్రపంచం లో ఏ దేశంలో లేని యువత మన దేశం లో ఉందని,వారికి సరి అయినా ఉపాధి అవకాశాలు, విద్య, వైద్యం లాంటి సౌకర్యాలు అవసరం. గోమాసే సచిన్ గతంలో పెద్దపల్లి పార్లమెంట్ అభివద్ధి గురించి సూచించిన నూతన ఆలోచన విధానం నాతో పాటు కొన్ని వేల మంది చదువుకున్న యువత ను ఆలోచింప చేసింది.అతను కరోనా టైమ్ లో జనాలకు నిస్వార్థం గా చేసిన సేవలు మా యువతను ఎంత గానో ఆలోచింప చేసిందని,ఆయన లాంటి నాయకులు ఈ సమాజానికి చాలా అవసరం.తెలియజేశారు.

కేరళ వామపక్ష ప్రభుత్వంపై మోడీ సర్కార్ వివక్షత విడనాడాలి

కేంద్ర ప్రభుత్వం చూపుతున్న కక్ష సాధింపు చర్యల్ని ఖండించాలి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బందు సాయిలు

జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ లో నిరసన

నవతెలంగాణ-భూపాలపల్లి



కేరళ వామపక్ష ప్రభుత్వం పై మోడీ సర్కార్ వివక్షత వీడనాడాలని, కేంద్ర ప్రభుత్వం చూపుతున్న కక్ష సాధింపు చర్యల్ని ఖండించాలని సిపిఐ (ఎం) జిల్లా కార్యదర్శి బందు సాయిలు కోరారు. గురువారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ లో సిపిఐ(ఎం) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బిజెపి ప్రభుత్వం మోడీ సర్కారు అధికారంలోకి వచ్చిన పది సంవత్సరాల కాలంలో విపక్ష రాష్ట్రాల మీద కక్ష సాధింపు చర్యలు వివక్షత ప్రదర్శిస్తుందని తెలిపారు. ఈడీలు ,సిబిఐ, ఐటి లను ఉపయోగించి అనేకమంది మీద అక్రమ కేసులు పెట్టి లొంగదీసుకుంటుందని ఆరోపించారు. ప్రపంచంలోనే అవినీతి లేని పాలన సాగిస్తున్న కేరళ రాష్ట్రాన్ని లొంగదీసుకోవడం కోసం అనేక రకాల కుటిలయత్నాలను చేస్తుందని తెలిపారు. అందులో భాగంగానే కేరళ రాష్ట్రానికి రావలసిన వాటాలను ఇవ్వకుండా అన్యాయం చేస్తు వివక్షత ప్రదర్శిస్తుందని తెలిపారు. గవర్నర్ వ్యవస్థ ద్వారా ప్రభుత్వాలను లొంగదీసుకొని లోపర్చుకొని ఎమ్మెల్యేలను కొనుగోలు చేసి కొత్త ప్రభుత్వాలను బిజెపి ప్రభుత్వాలను ఏర్పాటు చేసుకుంటుందని ఆరోపించారు. గవర్నర్లకు లొంగనటువంటి ప్రభుత్వాల మీద అనేక రకాల కుట్రలు కుయుక్తులు పన్నుతు రాష్ట్ర శాసనసభలు చేసినటువంటి బిల్లులను పెండింగ్ పెడుతుందన్నారు. మోడీ సర్కారు పాలనలో పెద్దలకు మాత్రమే రాయితీలు, పేదల మీద పన్నుల బారలు తప్ప మరి ఏమి లేదన్నారు. రాష్ట్రాల హక్కులే కాపాడుకోలేనప్పుడు ప్రజల హక్కులు కాపాడటం అసాధ్యం అని వివరించారు. మోడీ సర్కార్ను గద్దె దించడం తప్ప ఇంకో మార్గం లేదని వివరించారు.

మోడీ పాలన లో కొత్త ఉద్యోగాలు, కొత్త పరిశ్రమలు, కొత్త కొలువు, కొత్త గనులు లేవని కేవలం కార్మిక చట్టాలను మార్చిందని తెలిపారు. పెట్టుబడిదారులకు అనుకూలంగా తయారు చేసి వ్యవసాయాన్ని కార్పొరేటీకరణ చేస్తుందన్నారు. విద్యుత్ సంస్కరణలు చేపట్టింది. ఉపాధి పనికి తూట్లు పొడిచిందని, సంఘటిత రంగ కార్మికుల కనీస వేతనాలు మరచిందన్నారు. అటవీ హక్కుల చట్టాన్ని నిర్వీర్యం చేస్తు దళిత, గిరిజనుల, మహిళల మీద దాడులు దౌర్జన్యాలు హత్యలు అత్యాచారాలు చేస్తు మోడీ పాలన యమలోకాన్ని మనిపిస్తుందన్నారు. మోడీ ప్రభుత్వాన్ని గద్దె దింపడం తప్ప వేరే మార్గం లేదని పిలుపునిచ్చారు. వామపక్ష కేరళ ప్రభుత్వం పై వివక్షత కక్షసాధింపు చర్యలు ఆపకపోతే పెద్ద ఎత్తున సమరశీల పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

ఈనెల 16న దేశవ్యాప్తంగా జరిగే కార్మికుల సమ్మె, గ్రామీణ బందును జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు రమేష,గడపశేఖర్,మహేందర్,నరేష్,విజయలక్ష్మి, శ్రీలత,గీత,రజిత,లక్ష్మయ్య శంకర్, రజిని, సత్యనారాయణ, ఆదిరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

ఆస్తుల కన్నా.. ఆరోగ్యంగా ఉంటే చాలు

ఎస్పీ కిరణ్ ఖరే

నవతెలంగాణ -మహాముత్తారం



ఆస్తులు కన్నా ఆరోగ్యంగా ఉంటేనే చాలని, అదే నీ ఆస్తి అని జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు.అటవీ ప్రాంత ప్రజలకు పోలీసు శాఖ ఎల్లవేళలా అండగా ఉంటుందని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ ఈ సందర్భంగా తెలియజేశారు..గురువారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా పోలీసు శాఖ నేతత్వంలో జరిగిన మెగాఉచిత వైద్య శిబిరం విజయవంతంగా జరిగింది. జిల్లా పరిధిలోని మహాముత్తారం, పాలిమేల భూపాలపల్లి, మండలాల్లో వివిధ వ్యాధులతో బాధపడుతున్న 6 గొత్తికోయ గుంపుల నుంచి, మరియు అటవీ ప్రాంత గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ శిబిరానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎస్పి కిరణ్ ఖరే ఐపీఎస్ మాట్లాడుతూ.. అన్నింటి కన్నా ఆరోగ్యమే మహాభాగ్యమన్నారు. హైదరాబద్ మలక్ పేట యశోద ఆస్పత్రి సౌజన్యంతో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ సహకారంతో మెగా వైద్య శిబిరం నిర్వహించినట్లు ఎస్పి తెలిపారు. మారుమూల ప్రజల ఆరోగ్యం పట్ల పోలీసు శాఖ ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందన్నారు. గురువారం మహాముత్తారం మండలం పెగడపల్లి గ్రామంలో ఉచిత మెడికల్ క్యాంపు కు దాదాపు 1000 మంది తరలివచ్చి అన్ని రకాల పరీక్షలు చేయించుకున్నారని, మెడిసిన్స్ ఉచితంగా పంపిణీ చేయడంతో పాటు, ఉచిత భోజన వసతి కల్పించామని, అలాగే చలి తీవ్రతను తట్టుకోవడానికి 100 మంది గుత్తి కోయలకు దుప్పట్లు పంపిణీ చేశామని పేర్కొన్నారు. ఇంకా రాబోవు కాలంలో గుత్తి కోయల అభ్యున్నత్తికై అనేక కార్యక్రమాలు పోలీస్ డిపార్ట్మెంట్ తరపున చేపడతామని ఎస్పి కిరణ్ ఖరే తెలిపారు. అటవీ ప్రాంత, గుత్తి కోయల కుటుంబాలకు అవసరమైన సాయం అందించాలని స్థానిక పోలీసులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి అదనపు ఎస్పీ నరేష్ కుమార్, కాటారం డిఎస్పీ జి రామ్మోహన్ రెడ్డి, డిఎంహెచ్వో మధుసూధన్, జిల్లా మెడికల్ అండ్ హెల్త్ సిబ్బంది, హైదరాబాద్ మలక్ పేట యశోద హాస్పిటల్స్ డాక్టర్స్ బందం, ముత్తారం, ఎంపీడీవో జడ్పిటిసి, ఎంపీటీసీ, కాటారం, భూపాలపల్లి, మహాదేవ్ పూర్ సిఐలు నాగార్జున రావు, నరేష్ కుమార్, రాజేశ్వర్ రావు , భూపాలపల్లి డాక్టర్ లు కిరణ్, శ్రీనివాస్, కాటారం పరిధిలోని ఎస్ఐలు, పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

భేటీ బచావో.. భేటీ పడావో

నవతెలంగాణ -మహాముత్తారం



ఆడపిల్లలకు రక్షణ కల్పించాలి చైల్డ్ డెవలప్మెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ రాధిక, మిషన్ శక్తి ఇంచార్జీ కో ఆర్డినేటర్ జి అనూష అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా సంక్షేమ అధికారి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో మహా ముత్తారం మండలంలోని బోర్ల గూడెం అప్పర్ ప్రైమర్ పాఠశాలలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన చైల్డ్ ప్రాజెక్టు డెవలప్మెంట్ ఆఫీసర్ రాధిక మరియు మహిళా సాధికారిక కేంద్రం ఇన్చార్జి కోఆర్డినేటర్ అనుష మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా బేటి బచావో బేటి పడావో నినాదంతో బాలికలు ఎదుర్కొంటున్న లింగ అసమానతపై ప్రజలకు అవగాహనను పెంపొందించి, బాలికలకు చట్టపరమైన హక్కులను, నాణ్యమైన విద్య, వైద్యం, పోషకాహారాన్ని అందేలా చూడాలని అలాగే.18 సంవత్సరాలు నిండకుండా అమ్మాయిలకు, 21 సంవత్సరాలు అబ్బాయిలకు నిండకుండా వివాహం చేయరాదని బాల్య వివాహ నిరోధక చట్టం 2006 ప్రకారం చట్టరీత్యా నేరమని తెలిపారు అలాగే 1098,14567 టోల్ ఫ్రీ నెంబర్స్ గురించి వివరించారు ఈ సందర్భంగా సఖి కేంద్రం కేస్ వర్కర్ సరిత మాట్లాడుతూ మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి 181 టోల్ ఫ్రీ నెంబర్ ని మహిళలు ఆపద సమయంలో ఉపయోగించుకోవాలని తెలిపారు ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ఐసిడిఎస్ సేవల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో అప్పర్ ప్రైమరీ స్కూల్ హెడ్మాస్టర్ రామ్ సింగ్ , మండల నీతి అయోగ్ ఇంచార్జి పధ్విరాజ్ ,అకౌంటెంట్ సురేష్, అంగన్వాడీ టీచర్లు మరియు విద్యార్థులు, మహిళలు పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదంతో ఇల్లు బుగ్గి

రూ.3 లక్షల ఆస్తి నష్టం

కట్టుబట్టలతో రోడ్డున పడ్డ బాధిత కుటుంబం

ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి

నవతెలంగాణ-మల్హర్‌రావు.



ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదంలో ఓ ఇల్లు బుగ్గయిన సంఘటన మండలంలోని రుద్రారం గ్రామపరిదిలోని పాత రుద్రారంలో బుధవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది.గ్రామస్తులు పూర్తి కథనం ప్రకారం పాత రుద్రారం గ్రామానికి చెందిన పబ్బ మొండయ్య తన కుటుంబంతో రోజులాగే బుధవారం నిద్రిస్తున్న సమయంలో అర్ధరాత్రి ఇంటిలో నుంచి పెద్దయెత్తున పొగ, మంటలు రావడం గమనించిన కొందరు గ్రామస్తులు అరుపులు, కేకలు వేయడంతో ఇంట్లో నిద్రిస్తున్న వారు బయటకు వచ్చినట్లుగా తెలిపారు.అప్పటికే ఇల్లు అగ్నికి బుగ్గిపాలై ఇంట్లో ఉన్న నిత్యావసర సరుకులు,ఒక టివిఎస్ ద్విచక్ర వాహనం,ఇంటి సామగ్రితోపాటు ఇంట్లో ఉన్న సర్వం వస్తువులు కాలిపోయి కట్టుబట్టలతో బాధిత కుటుంబం రోడ్డున పడినట్లుగా బాధితులు లబోదిబోమంటూ కన్నీరుమున్నీరైయ్యారు.ఈ అగ్ని ప్రమాదంలో రూ.3 లక్షల వరకు ఆస్తి నష్టం జరిగినట్లుగా వాపోయారు. ఆర్థికంగా బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.కాగా ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది.

పరిశీలించిన అధికారులు

మండలంలోని రుద్రారం గ్రామపంచాయితీ పరిధిలోని పాత రుద్రారం గ్రామానికి చెందిన పబ్బ మొండయ్య ఇల్లు బుధవారం అర్ధరాత్రి ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదానికి బుగ్గిపాలైన సంఘటన స్థలాన్ని రుద్రారం ప్రత్యేక అధికారి,మండల తహశీల్దార్ శ్రీనివాస్, గ్రామ పంచాయతీ కార్యదర్శి చరణ్ లు గురువారం పరిశీలించారు.ప్రమాదానికి గల కారణాలను,ప్రమాదంలో కాలిపోయిన సామగ్రి,నిత్యావసర వస్తువులు, ఇతరత్రా వాటిపై ఆరా తీశారు.నష్టాన్ని ప్రభుత్వం దష్టికి తీసుకపోయి బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా చూస్తామని తెలిపినట్లుగా బాధితులు పేర్కొన్నారు.



ప్రజాపాలన దరఖాస్తులనుక్షుణ్ణంగా పరిశీలించి ఆన్లైన్లో పొందుపరచాలి

జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

నవతెలంగాణ-గణపురం

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అభయ హస్తం కార్యక్రమంలో భాగంగా ఆరు గ్యారెంటీల ప్రజాపాలన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి ఆన్లైన్లో పొందుపరచాలి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. గురువారం జిల్లాలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయం లో అర్జీదారుల దరఖాస్తులను పరిశీలించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అర్జీదారులు ఆధార్ రేషన్ కార్డు మరియు గ్యాస్ కనెక్షన్ నెంబర్ లను ఒకటికి రెండుసార్లు క్షుణ్ణంగా పరిశీలించి ఆన్లైన్లో పొందుపరిచిన వివరాలు ధరఖాస్తులో ఉన్న నెంబర్లను బేరుజు చేసుకోవాలని ఒక వేళ డేటా ఎంట్రీ ఆపరేటర్లు ఒక నెంబర్ తప్పుగా నమోదు చేసిన చాలా మంది ఆరు గ్యారెంటీల పథకాలకు అనర్హులుగా ఉండి పోతారని కావున ఒక అప్లికేషన్ ఫారంను ఒకటికి రెండుసార్లు క్షుణ్ణంగా పరిశీలించి అర్జీదారులు తప్పుడు నివేదిక ఇచ్చినట్లైతే మొబైల్ ఫోన్ ద్వారా సరైన సమాచారాన్ని సేకరించాలని లేని యెడల నేరుగా అర్జీదారుల ఇంటికి వెళ్లి సంక్షిప్తసమాచారాన్ని సేకరించాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి పురుషోత్తం,ఎం పి డి ఓల అరుంధతి, తాశీల్దార్లు,మురళీధర్, పంచాయతీ కార్యదర్శి విజేందర్ ఇంచార్జ్ ఏపిఎం ఇమామ్ సీసీ బాబా అంగన్వాడీలు ఆశాలు పాల్గొన్నారు



చెకుముకిలో రాష్ట్రస్థాయికి ఎంపికైన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు

అభినందించిన ఎంఈఓ కొడపాక రఘుపతి

నవతెలంగాణ-చిట్యాల

మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు రాష్ట్రస్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ కు ఎంపికైన సందర్భంగా గురువారం ఎంపికైన విద్యార్థులను అభినందించిన ఎంఈఓ కొడపాక రఘుపతి మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల కు చెందిన సాదా.సంజయ్10 వ తరగతి, సరిగొమ్ముల .హర్ష 9 వ తరగతి,సాదా.సునీల్ 8 వ తరగతి విద్యార్థులను మండల విద్యాధికారి అభినందించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ విద్యార్థులు పాఠశాల స్థాయి, మండల స్థాయి, జిల్లాస్థాయిలో అసాధారణ ప్రతిభను ప్రదర్శించి, రాష్ట్రస్థాయికి సైతం ఎంపిక కావటం, గొప్ప విషయమని కొనియాడారు.ఈ విద్యార్థులు మరిన్ని విజయాలు అందుకోవాలని ఆకాంక్షించారు. మిగతా విద్యార్థులు వీరిని ఆదర్శంగా తీసుకుని తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయులు శ్రీరామ్ రఘుపతి, శనిగరపు భద్రయ్య, బొమ్మ రాజమౌళి, శంకర్, రామ్ నారాయణ,, సదయ్య, ఉస్మాన్ అలీ, సరళ, విజయలక్ష్మి, కల్పన, నీలిమ, సుజాత, రాజు, బుజ్జమ్మ, భాస్కర్, తదితరులుపాల్గొన్నారు.

కేటీకే 8 ఇంక్లైన్ ఉద్యోగుల గైర్హాజర్‌పై కౌన్సిలింగ్

నవతెలంగాణ-గణపురం



2023 సంవత్సరంలో 100 మస్టర్‌ల కంటే తక్కువ నమోదు చేసిన కెటికే8 ఇంక్లైన్ ఉద్యోగుల గైర్హాజరీ పై గురువారం కౌన్సెలింగ్ నిర్వహించారు. ఉద్యోగులను ప్రోత్సహించడం ఈ యొక్క గైహాజరు కౌన్సిలింగ్ లక్ష్యం అన్నారు. ఈ కౌన్సెలింగ్ సెషన్లలో మేనేజర్ భానుప్రసాద్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ సాయికష్ణ, పిట్ సెక్రటరీలు శంకర్, రాజేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు కంపెనీ ప్రయోజనాల కోసం మాత్రమే కాకుండా వారి కుటుంబ బాధ్యతలు గురించి అవగాహన కల్పించారు. ఈ కౌన్సెలింగ్ సెషన్‌లు భవిష్యత్తులో ఉద్యోగుల హాజరు మరియు మొత్తం ఉత్పాదకతను సానుకూలంగా ప్రభావితం చేస్తాయని తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
6
హనుమకొండ
శుక్రవారం | ఫిబ్రవరి 09, 2024 | www.navatelangana.com

ఏనుమాముల మార్కెట్‌లో వైద్యశిబిరం

నవతెలంగాణ-కాశిబుగ్గ



ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ లో గురువారం ఆయుష్మాన్ భవ, మెర్లిన్ హాస్పటల్ ల ఆధ్వర్యంలో హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ ఎండాకాలజిస్ట్ డాక్టర్ ఎస్ ప్రవీణ్‌రావు మాట్లాడుతూ డయాబెటిక్ రివర్సల్ ప్రోగ్రాం గురించి వివరించారు. డయాబెటిస్ వచ్చినవారు జీవితాంతం మందులు వాడవలసిన అవసరం లేదని, షుగర్ వ్యాధిని పూర్తిగా వారించ వచ్చునన్నారు. ఈ సందర్భంగా మార్కెట్లోని హమాలీ కార్మికులకు, రైతులకు, వ్యాపారులకు, మార్కెట్ సిబ్బందికి బిపి, బిఎంఐ, షుగర్ టెస్ట్ లు నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ ఉషారాణి, సీఈఓ కపాల్, సిబ్బంది సందీప్, రంజిత్, సుష్మ తదితరులు పాల్గొన్నారు.

జోరుగా అక్రమ నిర్మాణాలు - పట్టించుకోని అధికారులు



నవతెలంగాణ-పర్వతగిరి

వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం లోని జమాల్ పురం శివారులో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద ఎలాంటి అనుమతులు లేకుండా ఇష్టానుసారంగా అక్రమ కట్టడాలు నిర్వహించారు. వరంగల్ నుంచి అన్నారం షరీఫ్ వెళ్లే ప్రధాన రహదారి ప్రక్కన ట్రైబల్ వెల్ఫేర్ స్కూల్ దగ్గరలో బి ఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 29 మంది లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పంపిణీ చేసింది. కాగా కొద్ది రోజుల క్రితం డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ముందు మెయిన్ రోడ్డు ఆనుకొని ఎటువంటి అనుమతులు లేకుండా ఓ వ్యక్తి ఏకంగా ఒక రూమును నిర్మించి షట్టర్‌ను సైతం బిగించాడు. దీంతోపాటు లోపలి వైపు ఉన్న లబ్ధిదారులు సైతం వారి ఇండ్లకు అనుకుని ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి అదనపు గదులను నిర్మించుకున్నారు. ఇంత జరుగుతున్న సంబంధిత అధికారులకు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ విషయమై స్థానిక పంచాయతీ కార్యదర్శి శ్వేతను వివరణ కోరగా ప్రజా పాలన కార్యక్రమం నిర్వహిస్తున్నప్పుడు బిజీగా ఉన్నామని, తర్వాత నా దృష్టికి రావడంతో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద అక్రమ నిర్మాణం చేపట్టిన ఐదుగురి లబ్ధిదారులకు నోటీసులు ఇచ్చినట్లు తెలిపారు.

అలాగే సంబంధిత ఎంపిఓ పాక శ్రీనివాస్‌ను 'నవ తెలంగాణ' వివరణ కోరగా ఈ విషయం పై తనకు ఎలాంటి సమాచారం లేదని, అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్న వారికి సైతం జారీ చేసిన నోటీసులు విషయం కూడా నాకేమీ తెలియదని చెప్పారు. పంచాయతీ కార్యదర్శి శ్వేత పై అధికారులతో మాట్లాడి వారిపై తదుపరి చర్యలు తీసుకుంటామని ఆమె చెప్పారు.

సేంద్రీయ వ్యవసాయ పద్ధతులను అనుసరించాలి

నవతెలంగాణ-పర్వతగిరి



నేల ఆరోగ్యంపై ర్యాలీ రైతులు తమ పంటల దిగుబడి అధికంగా రావడం కోసం సేంద్రీయ వ్యవసాయ పద్ధతులను అనుసరించాలని పియు మేనేజర్ హిమ వర్షిణి తెలిపారు. మండలంలోని సికెతండాలో గురువారం డబ్ల్యూ డబ్ల్యూఎఫ్-బిసిఐ, హెచ్అండ్ఎం ప్రాజెక్ట్‌లో భాగంగా ప్రజ్వల్ ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్-పర్వతగిరి వారి ఆధ్వర్యంలో నేలఆరోగ్యంపై రైతులతో కలిసి ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా పియు మేనేజర్ హిమ వర్షిణిమాట్లాడుతూ మన తాత ముత్తాతలు ఎంతో శ్రద్ధతో సమగ్రపోషకాలను అందించి నేల ఆరోగ్యాన్ని కాపాడారని, ప్రస్తుతం నేటి తరుణం లో కొంత మంది రైతులు మాత్రం రసాయనిక ఎరువులు, క్రిమి సంహారకలు అధికంగా వినియోగించి భూమిలోని సేంద్రీయ కర్బన పదార్థం లేకుండా చేస్తున్నారన్నారు. అలా కాకుండా భూసారా పరీక్షల ఆధారంగానే ఎరువులు వాడకం చేయాలని ఈటిఎల్ ఆధారంగానే పురుగు మందుల పిచికారి చేయాలని చెప్పారు. ఇకనైనా రైతులంతా మేల్కొని భూమిని, వాతావరణాన్ని, భూమిపై నివసించే ప్రాణకోటి జీవులను కాపాడడంతోపాటు భవిష్యత్ తరాలు పసిడి పంటలు పండించేలా భూమిని కాపాడుకుని భూసారాన్ని పెంచుకోవడం కోసం కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ కార్యకర్తలు కందికట్ల స్కైలాబ్ బాబు, జలగం సుజాత, జాటోత్ బద్రు నాయక్, వెంకటలక్ష్మి, కోమల, గ్రామ రైతులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-ఖానాపురం



మండలంలోని నాజీ తండా గ్రామపంచాయతీకి చెందిన బానోతు భద్రు (39) అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం మృతి చెందారు. మతుడు నిరుపేద కుటుంబానికి చెందినవాడు కావడంతో కుటుంబానికి గ్రామ ప్రజలు, ప్రజా ప్రతినిధులు అండగానిలిచారు. బీఆర్ఎస్ చెందినవారురూ. 10,500వేలు ఆర్థిక సహాయంగా, కాంగ్రెస్ పార్టీకి చెందినవారు రూ. 5 వేలు అందించి మృతుని కుటుంబానికి అండగా నిలిచారు. ఈ కార్యక్రమంలో ఓడిసిఎంఎస్ చైర్మన్ రామస్వామి నాయక్, మాజీ మార్కెట్ చైర్మన్ బత్తిని శ్రీనివాస్, సర్పంచ్ బాలకిషన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మోహన్‌నాయక్ తదితర నాయకులు పాల్గొన్నారు.

జీపీ పాలక వర్గానికి ఘనంగా వీడ్కోలు

నవతెలంగాణ-ఆత్మకూరు

మండలంలోని చౌళ్లపల్లి మాజీ సర్పంచ్,కంచ రవికుమార్,మాజీ వార్డు సభ్యులను గురువారం గ్రామ కార్యదర్శి సతీష్, గ్రామ పంచాయతీ కార్యాలయంలో మాజీ సర్పంచ్ కంచ రవికుమార్,మాజీ వార్డు సభ్యులను, గ్రామ కార్యదర్శి సతీష్, ప్రజలు పూల మాలలతో, సాలువలతో ఘనంగా సన్మానించి వీడుకోలు పలికారు. ఈసందర్భంగా మాజీ సర్పంచ్ రవికుమార్ మాట్లాడుతూ గ్రామ ప్రజలకు సేవ చేయడం నా అదృష్టంగా భావించాను ,నా శాయశక్తుల గ్రామాభివృద్ధికి కృషి చేసానని తెలిపారు. గ్రామ అభివృద్ధికి సహకరించినా వారందరికీ పేరు పేరున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మోరె సుజాత, మైదిపల్లి రాధా, యాద కుమార్, మాధురి కష్ణ, గ్రామ స్పెషల్ ఆఫీసర్ పిఆర్ ఏఈ లత, మాజీ కార్యదర్శి మనోహర్ రెడ్డిలు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని దౌలత్‌నగర్ గ్రామానికి చెందిన కొలిపాక రాజన్న ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను గురువారం మత్స్య పారిశ్రామిక సహకార సంఘం పర్వతగిరి ఆధ్వర్యంలో సొసైటీ అధ్యక్షుడు నీరటి వెంకన్న, ఉపాధ్యక్షుడు కొండా వెంకన్న, కార్యదర్శి రావుల రాజు ఆధ్వర్యంలో మతుని కుటుంబ సభ్యులకు 20 వేల రూపాయల ఆర్థిక సహాయం చేశారు. అనంతరం మతుని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు అంబటి కుమార్, రమేష్, కొప్పురాజు,నీరటిసంపత్తు, మొగిలి, యాకయ్య పాల్గొన్నారు.

నిర్దిష్టానికి నిదర్శనం చాట్ జిపిటి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

చాట్ జిపిటి అనేది ఒక పరిశ్రమ లేదా పాత్రకు మాత్రమే పరిమితం కాదు. ఇది రోగులకు వైద్యునిగా పనిచేస్తుంది, వైద్యపరమైన సందేహాలకు త్వరిత సమాధానాలను అందిస్తుందని సిఏ పట్టాభిరామ్ తెలిపారు. గురువారం హంటర్ రోడ్‌లోని ఐసిఏఐ కార్యాలయంలో వరంగల్ బ్రాంచ్ చైర్మన్ రాయబారపు హరికృష్ణ అధ్యక్షతన చాట్ జిపిటి ఏఐ ప్రొటెన్షియల్, సిపిఈ సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిఏ పట్టాభిరామ్, ముఖ్య వక్తగా సిఏ దుంగార్ చంద్ యు జైన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిపిఈ సెమినార్ లాప్టాప్ లోను చార్ట్ జిపిటి లక్షణాలను, పద్ధతులను కృత్రిమ మేధస్సును వివరించారు. వైద్యపరమైన సందేహాలకు త్వరిత సమాధానం అందిస్తూ కస్టమర్ సర్వీస్ ప్రతినిధులకు సహాయం చేయడానికి, విచారణలను అప్రయత్నంగా నిర్వహించడం కోసం మద్దతుగా ఉంటుందన్నారు. హోంవర్క్, పరీక్ష ప్రిపరేషన్ కోసం విద్యార్థులకు స్టడీబడ్డీగా ఉచ్చరిస్తుందన్నారు. డబ్బు ఆర్థిక వ్యవస్థ, బ్యాంకింగ్ ప్రశ్నలకు చాట్ జిపిటి సమాధానం ఇవ్వడంతో ఆర్థిక ప్రపంచం కూడా ప్రయోజనం పొందుతుందని అన్నారు. ఆడిటర్ నిర్వహించని ప్రాంతాన్ని ఎలా ఆడిట్ చేయాలో గుర్తించడంలో సమస్య ఉంటే వివరణలు చెక్ లిస్ట్ కోసం మీ అద్భుతమైన ఉత్పత్తి దారా కంపెనీల చట్టంలోని నిర్దిష్ట విభాగం ఎలాపని చేస్తుందో తెలియకుంటే చాట్ జిపిటి ప్రణాళిక సిద్ధం చేస్తుందని వివరించారు.

ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ భగవాన్ దాస్ ముండాడ, సెక్రటరీ సత్యనారాయణ,రాజు కొయ్యాల, దేవ సహాయం, శ్రవణ్ కుమార్, పివి నారాయణరావు, చంచల్ అగర్వాల్, రాఘవరెడ్డి, పీవీ నారాయణరావు, జి.రవికుమార్, సీఏ వెంకట్, జి.పవన్‌కుమార్, బోడ నరసింగం, ఎం సుజిత్, ప్రియాంక మణిహార్, సాయి బిందు, నికిత తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య పనులు సక్రమంగా నిర్వహించాలి

నవతెలంగాణ-ఖానాపురం



రోజువారి కార్యక్రమంలో భాగంగా గ్రామంలో జరిగే పారిశుద్ధ్య పనులను సక్రమంగా నిర్వహించాలని చిలకమ్మ నగర్ గ్రామ ప్రత్యేక అధికారి పసరగొండ రవి అన్నారు. ఈ సందర్భంగా వారు చిలకమ్మ నగర్ గ్రామంలో నిర్వహించే పారిశుద్ధ్య కార్యక్రమాలను వారు పర్యవేక్షించారు. అనంతరం వారు సిబ్బందికి పలు సూచనలు జారీచేశారు. ప్రభుత్వ ఆదేశానుసారంగా బుధవారం నుండి చేపట్టిన ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు సక్రమంగా నిర్వహించాలని అన్నారు. పారిశుద్ధ్య కార్యక్రమంలో భాగంగా గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచి, పచ్చదనాన్ని పెంపొందించాలని సూచించారు. రోజువారిగా చేపట్టే కార్యక్రమాలను గ్రామపంచాయతీలో ప్రత్యేక రిజిస్టర్లు ఏర్పాటు చేసుకొని నమోదు చేసుకోవాలని అన్నారు. గ్రామపంచాయతీ నర్సరీ సందర్శించి సంతప్తి వ్యక్తం చేశారు. అనంతరం గ్రామ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి ప్రత్యేక అధికారికి పుష్పగుచ్చం అందించి శాలువా కప్పి సత్కరించారు.

ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి తిప్పారపు సురేష్, అంగన్వాడి టీచర్ సునీత , ఆశ వర్కర్ పార్వతి, గ్రామపంచాయతీ సిబ్బంది రవి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

కేయూ ఎస్‌డీఎల్‌సీ ఈ ప్రగతి వాకర్స్ నూతన కమిటీ

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

కాకతీయ విశ్వవిద్యాలయం ఎస్‌డిఎల్‌సీ ఈ ప్రగతి వాకర్స్ అసోసియేషన్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.గురువారం విశ్వవిద్యాలయంలోని ఎస్‌డిఎల్ సీ ఈ మైదానంలో జరిగిన సమావేశంలో వాకర్స్ ఇంటర్నేషనల్ చీఫ్ కో-ఆర్డినేటర్ దేశిని లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో కేయూ ఎస్‌డిఎల్‌సీ ఈ ప్రగతి వాకర్స్ అసోసియేషన్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీకి అధ్యక్షుడిగా డాక్టర్ నల్లాని శ్రీనివాస్, ప్రధానకార్యదర్శిగా గోడిశాల సత్యనారాయణ, ఉపాధ్యక్షులుగా బుర్ర రమేష్, దేవర యాదగిరి, సహాయ కార్యదర్శులుగా గండ్ర రఘుపతిరెడ్డి, డాక్టర్ బిల్లకంటి మహేందర్ రావు,సంయుక్త కార్యదర్శులుగా బండి మహేందర్, తాళ్లపెల్లి రామకృష్ణ, కోశాధికారిగా సత్యనారాయణ, అధ్యక్షుడిగా దేశిని లక్ష్మీనారాయణ,క్రీడలు, సాంస్కృతిక కన్వీనర్ గా రావుల వెంకటరెడ్డి,కో-కన్వీనర్గా దయాకర్ రెడ్డి,ప్రచార కార్యదర్శులుగా ఓదెల రాజేంద్రప్రసాద్,ముఖ్య సలహాదారులుగా డాక్టర్ సంగని మల్లేశ్వర్, డాక్టర్ పొడిచెట్టి విష్ణువర్ధన్,లీగల్ అడ్వైజర్,ముఖ్య సలహాదారులుగా బింగి సత్యనారాయణ, ప్రత్యేక ఆహ్వానితులుగా దగ్గుల శంకర్, డాక్టర్ పూజారి సుభాష్, డాక్టర్ వంగల జగన్, జాలి వాకర్‌గా సుదర్శన్ రెడ్డి, కార్యవర్గసభ్యులుగా డాక్టర్ రమేష్ రెడ్డి,హనుమంతరావు,ముకుంద రెడ్డి,బచ్చు ఆనందం, వి.సతీష్ కుమార్,పూజారి మనోజ్,పెండ్యాల కొమురయ్య, భూక్య బిక్కు ఎన్నికైనట్లు దేశిని లక్ష్మీనారాయణ తెలిపారు.

ఈ కార్యక్రమంలో కేయూ స్పోర్ట్స్ సెక్రెటరీ ప్రొఫెసర్ వై. వెంకయ్య, ప్రొఫెసర్ లక్ష్మారెడ్డి, డాక్టర్ ఆశీర్వాదం,కేయూ ఎన్ జీ ఒ సంఘం పూర్వ అధ్యక్షులు బాషపల్లి చొక్కారావు,వాకర్స్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీని పలువురు అభినందించారు.వాకర్స్ సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తామని నూతన కమిటీ అభిప్రాయ పడింది.

ట్యాంకర్ ద్వారా మంచినీటి సరఫరా

నవతెలంగాణ-శాయంపేట

శాయంపేట గ్రామంలోని బీసీకాలనీలో గత మూడు రోజులుగా తాగు నీరు సరఫరా లేకపోవడంతో కాలనీవాసుల కష్టాలను గుర్తించి గురువారం పంచాయతీ కార్యదర్శి మడికొండ రత్నాకర్ ట్యాంకర్ ద్వారా ఇంటింటికి మంచి నీటిని సరఫరా చేశారు. పోలీస్ స్టేషన్ నుండి సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల వరకు మిషన్ భగీరథ పైప్ లైన్ తరచూ లీకేజీ లు జరుగుతుండడంతో నీటిపారుదల శాఖ అధికారులు కొత్త పైపులైను పనులను ఇటీవల చేపట్టారు. దీంతో నీటి సరఫరాను నిలిపివేయడంతో బీసీ కాలనీలో నీటి సరఫరా నిలిచిపోయింది. కాలనీవాసులు మంచినీటి కష్టాలను విన్నవించుకోవడంతో గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామపంచా యతీ ట్యాంకర్ ద్వారా ఇంటింటికి నీటిని సరఫరా చేశారు.